

www.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 24 మే 2024









# ఉడ్తా టాలీవుడ్

## తెలుగు చిత్రసీమకు వీడని మత్తు









# ఉడ్తా టాలీవుడ్
# తెలుగు చిత్రసీమకు వీడని మత్తు

గుర్తుందా .. ప్రపంచం మొత్తంగా ఉన్న డ్రగ్స్ సమస్యను అభిషేక్ చౌబే తెరకెక్కించిన విధానం చరిత్రను షేక్ చేసింది. నటీనటులతోనూ, టెక్నీషియన్ల తోనూ దర్శకుడు నిరంతరం ప్రతీసీన్ నీ ఒక యుద్ధం లా అనుకుని పని చేసి.. సాహసం చేసాడు అభిషేక్ చౌబే. పాక్ తరహా ముస్లిం దేశాలనుంచి వచ్చే డ్రగ్స్ మాఫియా మొదటి టార్గెట్ అయిన పంజాబ్ లోని చీకటి కోణాల మీద సెర్చ్ లైట్ వేసాడు. అనుకున్నట్టే సినిమా చుట్టూ ఎన్నో వివాదాలు... చిట్ట చివరికి థియేటర్ లోకి వచ్చింది ఉడ్తా పంజాబ్. ఉడ్తా పంజాబ్ నిజానికి ఒకరికీ ఒకరికీ ఏ సంబందమూ లేదు. ఎవరికి వారుగా ఉన్న వీళ్ళ జీవితాలలో చోటు చేసుకున్న సంఘటనలే ఈ సినిమా. పంజాబ్ యూత్ యూత్ ఐకాన్ గా పేరుతెచ్చుకున్న పాప్ సింగర్ టామీ(షాహిద్ కపూర్) డ్రగ్స్ కి బానిస అయిపోతాడు. చివరికి ఆ మత్తులో ఉంటే తప్ప పాట పాడ లేని స్థికి చేరుకుంటాడు. ఒకప్పుడు హాకీ ప్లేయర్ అయిన పింకీ (ఆలియా భట్), అనుకోని పరిస్థితుల్లో బీహార్ నుంచి పంజాబ్ కు కూలీగా వలసవెళ్లి మాదకద్రవ్యాల వలలో పడిపోతుంది. డ్రగ్స్ మాఫియా నుంచి లంచాలు తీసుకునే పోలీస్ ఆఫీసర్ సర్తాజ్(దిల్జిత్).. చివరికి ఆ డ్రగ్స్ వల్లే తన సోదరుణ్ణి కోల్పోతాడు. డాక్టర్ ప్రీత్ (కరీనా కపూర్) డ్రగ్స్ బారినపడి సర్వం కోల్పోయి రిహ్యాబిలిటేషన్ సెంటర్ లో చేరిన వారికి సపర్యలు చేస్తూ, మాదకద్రవ్యాల సరఫరాపై తనదైన శైలిలో పోరాడుతుంది. వీరి జీవితాల్లోని ప్రతి అంకం డ్రగ్స్ తో ముడిపడి ఉన్నదే. డ్రగ్స్ మత్తులో చిక్కుకున్న టామీ సింగ్, అదే మాదకద్రవ్యాల కారణం గా చిక్కుల్లో పడ్డ పింకీ తమ ని తాము ఉన్న పరిస్తితుల్లోంచి బయట పడేసుకుంటారా? సర్తాజ్ లాంటి అవినీతి పోలీస్ ఆఫీసర్ తన లాంటి వారితో ఈ దేశం ఎంత నష్ట పోయిందీ అనేది స్పష్టంగా.. సుష్పటంగా చూపించారు. ఇది అభిషేక్ చౌబే తీసిన సినిమా.. కానీ, ఇప్పుడు తెలంగాణను ఉడ్తా తెలంగాణగా మార్చేసింది. కాదు.. కాదు.. చిత్రసీమను మత్తు ముంచేసింది. డ్రగ్స్ పార్టీ.. అని ఎక్కడ వినిపించినా ముందు ఉండేది టాలీవుడ్ ప్రముఖులే. ఒకదశలో విచారణను ఎదుర్కొన్నారు. తాజాగా బెంగళూరు రేవ్ పార్టీలోనూ ప్రముఖుంగా చిక్కింది మళ్లీ తెలుగు ఇండస్ట్రీ వాళ్లే.




## కవలల్లా మారాయి




సినిమా పరిశ్రమ- డ్రగ్స్ సయామీ కవలల్లా మారిపోయినట్లుగా తెరకెక్కింది. 2017లో టాలీవుడ్ డ్రగ్స్ దందా గురించి మరువక ముందే మరోసారి నిర్మాత కేపీ చౌదరి అరెస్టు... ఆ తర్వాత మరో నిర్మాత, మరో నటుడు.. ఓ నటుడి ప్రియురాలు.. ఇప్పుడు టాలీవుడ్రప్రముఖులు.. పదేపదే డ్రగ్స్ వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఒక విధంగా డ్రగ్స్ టాలీవుడ్‌ను ఊపే స్తోంది. డ్రగ్స్‌కోసం మనోళ్లు ఎక్కడైనా విమానాలు ఎక్కి పరుగు తీసుతున్నారు. ఏడేళ్లుగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లోని పలువు రితో డ్రగ్స్ ఫెడ్లర్ కేపీకి దగ్గర సంబంధాలున్నాయి. గోవా, హైదరాబాద్ శివారు ఫామ్‌హౌస్‌లో కేపీ ఏర్పాటు చేసిన ప్రయివేటు పార్టీలకు పలువురు నటులు హాజరై నట్టుగా ఫొటోలు సైతం బయటకు వచ్చాయి. కేపీ చౌదరి ఫోన్లలో సినీ రంగానికి చెందిన ఇద్దరు హీరోయిన్లు, నలుగురు నటీమణులు, ప్రముఖ దర్శకుడి ఫోన్ నంబర్లు, ఫొటోలను పోలీసులు గుర్తించినట్టు సమాచారం. దీంతో టాలీవుడ్ లో ఆందోళన చెందింది.


## క్లీన్‌చిట్ ఇచ్చినా.. వీడని అనుమానాలు



టాలీవుడ్ లో డ్రగ్స్ వ్యవహారం ఎప్పటికీ కలకలం సృష్టిస్తుంది. గతంలో 12 మంది నటీనటులను అంటిపెట్టుకున్న డ్రగ్స్ కేసు.. ఎట్టకేలకు సిట్ క్లీన్ చీట్ ఇచ్చారు. వీరిలో రవితేజ, పూరీ జగన్నాథ్, ఛార్మి, ముమైత్ ఖాన్, తరుణ్, నవదీప్, తనీష్, సుబ్బరాజు సహా 11 మంది ఉన్నారు. వారందరికీ ఈడీ అధికారులు కూడా నోటీసులు పంపారు. నోటీసులు అందుకున్నవారిలో రానా, రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఉండటంతో టాలీవుడ్ వణికిపోయింది. రవితేజ, పూరి జగన్నాథ్, తరుణ్, నవదీప్, చిన్నా, ఛార్మి కౌర్, శ్యామ్ కె నాయుడు, తనీష్, నందు, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ లాంటి ప్రముఖులతో పాటు రవితేజ డ్రైవర్ శ్రీనివాస్ను సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్) విచారించింది. ఈ కేసు విచారణ కోసం అప్పట్లో తెలుగు బిగ్ బాస్ షోలో పాల్గొన్న ముమైత్ ఖాన్ను షో నుంచి బయటకు రప్పించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మెల్లిగా ఈ డ్రగ్ కేసు టాలీవుడ్లో కనుమరుగైంది. ఎంతో మంది సీని ప్రముఖులను విచారించిన పోలీసులు చివరకు ఏం తేల్చారనేది ఎవరికీ తెలియకుండా పోయింది. ప్రజలు కూడా ఆ కేసు గురించి మరిచిపోయారు. కానీ, ఎక్కడైనా టాలీవుడ్ వాళ్లు డ్రగ్స్ పార్టీలో దొరకగానే.. టాలీవుడ్ డ్రగ్ కేసు వివరాలను బయటకు తీస్తున్నారు. అప్పుడు ఈ 12 కేసుల్లో 62 మంది విచారణ టాలీవుడ్ డ్రగ్స్ కేసులో మొత్తం 4 చార్జిషీట్లు ఫైల్ చేశారు. తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన యాక్టర్లు, డైరెక్టర్లు, ఇతరుతో కలిపి మొత్తం 62 మందిని ఈ కేసులో విచారించారట. వీళ్లలో 12 మంది సినీ పరిశ్రమకు చెందిన వారు, 50 మంది ప్రముఖుల పిల్లలు, కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థులు ఉన్నట్లు వెల్లడైంది. ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న సినీ ప్రముఖులతో పాటు అందరికీ క్లీన్ చిట్ ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. డ్రగ్స్ వ్యవహారంలో సినీ ప్రముఖులకు కానీ, ఇతరులకు కానీ ప్రమేయం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో అందరినకీ క్లీన్ చిట్ ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది.








నిజానికి, ఒకప్పుడు బాలీవుడ్కు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ మాఫియా.. తెలుగుతో పాటు తమిళ, కన్నడ ఇండస్ట్రీకి కూడా పాకింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్లో కొంత మంది నటీనటులు కొంత మంది విదేశీయలు నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. హైదరాబాద్ మాదక ద్రవ్యాల నిరోధక విభాగం టాలీవుడ్కు చెందిన కొంత మంది సినీ ప్రముఖులను నార్కోటిక్స్ విభాగం వారి ఆఫీసుకు పిలిచి విచారించడం, కేసులు నమోదు చేయడం హలచల్గా మారిన విషయం తెలిసిందే.

ఒకప్పుడు ఈ డ్రగ్స్ కేసు టాలీవుడ్లో పెద్ద ప్రకంపనలే పుట్టించింది. ఈ కేసులో హీరో రవితేజ కారు డ్రైవరుతో పాటు దర్శకుడు పూరీ జగన్నాథ్, ఛార్మి కౌర్, ముమైత్ ఖాన్, తరుణ్, నవదీప్ సహా పలువురును విచారించారు. మొత్తంగా టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ఎక్సైజ్ పోలీసులు మొత్తంగా 12 కేసులు నమోదు చేసి 30 మందికి పైగా అరెస్ట్ చేసారు. అంతేకాదు 27 మందిని విచారించారు. 12 కేసుల్లో ముందుగా 8 కేసుల్లో మాత్రమే పోలీస్ అధికారులు ఛార్జ్షీట్ దాఖలు చేశారు. ఈ కేసు బయటకు రావడానికి కారణం కూడా డ్రగ్స్వినియోగదారులే. సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మరణంతో బాలీవుడ్‌లో ప్రకంపనలు లేశాయి. ఈ కేసు విచారణ డ్రగ్స్ వ్యవహారం బయటకు వచ్చింది. ఇందులో టాలీవుడ్ తోపాటు శాండిల్ వుడ్ కి చెందిన ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి.

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి...

దీంతో బాలీవుడ్‌లో తీగ లాగితే శాండిల్ వుడ్, టాలీ వుడ్ డొంక కదిలింది. ఇక సుశాంత్ కేసు విచారణ సమయంలో కొందరు టాలీవుడ్ ప్రముఖుల పేర్లు, ప్రముఖ నటుల భార్యల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. ప్రముఖుల పేర్లు బయటకు రావడంతో అభి మానుల్లో అలజడి నెలకొంది. ఇక ఆ తర్వాత స్తబ్దుగా ఉన్న ఈ వ్యవహారం తిరిగి ఇప్పుడు తెరపైకి వచ్చింది. తాజాగా బెంగళూరులో నిర్వహించిన రేవ్ పార్టీలో మళ్లీ సినీ ప్రముఖులు తెరపైకి వచ్చారు.



## మానడం లేదా..?

సినీ పరిశ్రమల్లో మాదక ద్రవ్యాల వినియోగం చాలా మామూలు అయిపోయింది ఇప్పుడు. అది తప్పు, ఇల్లీగల్ అని తెలిసినా కూడా ఎలాగో ఒకలా వాటిని వాడడం, విక్రయాలు చేస్తూనే ఉన్నారు. టాలీవుడ్ లో కూడా ఈ డ్రగ్స్ విషయం చాలా సార్లు కలకలం రేపింది. ప్రముఖ దర్శకుడు, నటులు చాలా మందిని ఈ విషయంలో విచారించడం కూడా జరిగింది. తాజాగా తెలుగు సినీ పరిశ్రమలో మత్తు పదార్థాల వినియోగం వ్యవహారం మళ్ళీ తెరమీదకు వచ్చింది. డ్రగ్స్ కేసులో పట్టుబడిన సినీ ఫైనాన్షియర్ కె. వెంకటరత్నారెడ్డి, కాప భాస్కర్ బాలాజీలను టీఎస్ న్యాబ్ పోలీసులు విచారించగా తెలుగు సినీ పరిశ్రమకు, డ్రగ్స్ ముఠాకు ఉన్న సంబంధాలు బయటపడ్డాయి. సినీ పరిశ్రమలో ఉన్నవారు పలువురికి నైజీరియన్లతో సంబంధాలున్నాయిని, వారిదగ్గర నుంచే డ్రగ్స్ సరఫరా అవుతున్నాయిని తెలిసింది. అప్పుడు విచారణలో చెప్పిన ఇన్ఫర్మేషన్ ప్రకారం ముగ్గురు నైజీరియన్లను, మహబూబ్ నగర్ మాజీఎంపీ



విఠల్ రావు కుమారుడు దేవరకొండ సురేశ్ రావు, దర్శకుడు అనుగు సుశాంత్ రెడ్డి, చిత్ర పరిశ్రమతో అనుబంధం ఉన్న రాంచంద్ మరో ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి దగ్గర నుంచి 11కోట్ల విలువైన 8 గ్రాముల కొకైన్, 50 గ్రాముల ఎండీఎంఏ, ఎక్స్టాఎసీ మాత్రలను స్వాధీనంచేసుకున్నారు. ఇక హీరో నవదీప్, నిర్మాత ఉప్పలపాటి రవి, హైదరాబాద్ స్నార్ట్ పబ్ యజమాని సూర్యతో పాటూ మరో ఐదుగురు నైజీరియన్లు కూడా చిక్కారు.

ఆ తర్వాత బాలాజీ అరెస్ట్‌తో వ్యవహారం బయటపడింది. డ్రగ్స్ గురించి ముందుగా బాలాజీ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇతని ద్వారా మాదాపూర్ లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్ మెంట్ లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న నిర్మాత వెంకటరత్నారెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మురళిని అరెస్ట్ చేశారు. తరువాత వారి ఫోన్లలో డేటా, సమాచారాల ఆధారంగా నైజీరియన్ అమోబీ, మైఖేల్, థామస్ లతో పాటూ దేవరకొండ సేరుష్, రాంచంద్ అనే వ్యాపారిని అరెస్ట్ చేశారు. రాంచంద్ ద్వారానే నటుడు నవదీప్ కు డ్రగ్స్ అందాయని తెలుస్తోంది.



ప్రస్తుతానికి నవదీప్ వినియోగదారుడిగానే ఉన్నాడు. షాడో నిర్మాత ఉప్పలపాటి రవి, సూర్య, బిస్ట్రో, టెర్రాకేఫ్ యజమాని అర్జున్, విశాఖ వాసి కలహర్రెడ్డిలు కూడా చిక్కారు. వెంకట రత్నారెడ్డి, సందీప్, సూర్య, కలహర్ రెడ్డి, కృష్ణప్రణీత్ లు బాలాజీ నుంచి డ్రగ్స్ తీసుకుని పార్టీలు నిర్వహించేవారని తేలింది.

## డ్రగ్స్ ఎలా వస్తున్నాయి

గతంలో హైదరాబాద్కు చెందిన బ్రోకర్ల ద్వారా డ్రగ్స్ తెప్పించుకున్న సినీ ప్రముఖులు.. ఆ తర్వాత నైజీరియన్లతో సంబంధాలు పెట్టుకుని వారి ద్వారా డ్రగ్స్ దందా నడిపించారు. నైజీరియాకు చెందిన అమోబీ చుక్వుడి బెంగళూరులోని యెలహంక ఫుట్ బాల్ క్లబ్ లో సభ్యుడు. అఖిల భారత నైజీరియా విద్యార్థి, కమ్యునిటీ సంఘం సభ్యుడిగా కూడా వ్యవహరిస్తున్నాడు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడ్డ తమ దేశస్థులకు బెయిల్ ఇప్పించేందుకు, స్వదేశానికి పంపేందుకు అమోబీ నిధులు సేకరిస్తుంటాడు. అంతేకాదు ఇతను డ్రగ్ డీలర్ కూడా. మైఖేల్ , థామస్ అనఘా కలూ అనే మరో ఇద్దరు నైజీరియన్లతో కలిసి బెంగళూరు, హైదరాబాద్ లలో పరిచయస్థులకు



డ్రగ్స్ అమ్ముతుంటాడు. ఈ ముగ్గురు నైజీరియన్లకు ముందు విశాఖ వాసి రామ్ కిశోర్ అనే డ్రగ్ స్మగ్లర్ తో పరిచయం ఏర్పడింది. ఇతనే నెల్లూరుకు చెందిన కాపా భాస్కర్ బాలాజీకి నైజీరియన్లను పరిచయం చేశాడు. ఆ తర్వాత నుంచి బాలాజీ నైజీరియన్ల దగ్గర డ్రగ్స్ తెచ్చి హైదరాబాద్‌లో పార్టీలు నిర్వహించేవాడు. వీటికి టాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే వారు. ఈ క్రమంలోనే కిక్, ఢమ రుకం, బిజి నెస్ మేన్, ఆటోనగర్ సూర్య తది తర సిని మాలకు ఫైనాన్షియర్‌గా వ్యవహరించిన గుంటూరుకు చెందిన వెంకటరత్నారెడ్డికి కూడా బాలాజీతో స్నేహం ఏర్పడింది. వెంకట రత్నారెడ్డి కూడా బాలాజీ ద్వారానే డ్రగ్స్ తెప్పించుకునేవాడు. స్నాప్ ఛాట్ లో గాడ్స్ హెడ్ అనే పేరుతో బాలాజీ డ్రగ్స్ విక్రయాలు చేసేవాడు. ఈ మొత్తం వ్యవహారంలో మోడల్ శేత అనే ఆమె కూడా ఉందని విచారణలో తేలింది. ఇలా ఒక్కరి నుంచి మొదలైన డ్రగ్స్ దందా.. నైజీరియన్లతో చాలా మంది సినీ పరిశ్రమకు చెందిన వారితో సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది.



## మాదాపూర్లో మళ్లీ

మదాపూర్ డ్రగ్స్ కేసు కూడా సంచలనం సృష్టించింది. సినీ, రాజకీయ, వ్యాపార వర్గాల్లోని ప్రముఖుల పేర్లు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. మాదాపూర్లోని ఫ్రెష్లివింగ్ అపార్ట్మెంట్లో టీఎస్ న్యాబ్ పోలీసులు డ్రగ్స్ పార్టీ భగ్నం చేసిన కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతోంది. ఈ కేసులో అరెస్టయిన ప్రధాన నిందితులు బాలాజీ, కారుమూరి వెంకటరత్నారెడ్డి, దోసకాయలపాటి మురళి.. రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాల్ని పోలీసులు పొందుపరిచారు. వెంకటరత్నారెడ్డి అలియాస్ వెంకట్ మోసాలతో కూడబెట్టిన సొమ్ముతో సినీ నిర్మాత అవతారమెత్తాడు. దిల్లీ, ముంబయి, తెలుగు రాష్ట్రాలకు చెందిన యువతులకు సినీ అవకాశాలిప్పిస్తానంటూ వ్యభిచారకూపంలోకి నెట్టేస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. యువతులు, మైనర్లను నగరానికి రప్పించి రేవ్పార్టీలో సినీ, రాజకీయ, వ్యాపార వర్గాల్లోని ప్రముఖులకు వల విసురుతున్నట్టు తాజా దర్యాప్తులో గుర్తించారు.

## పబ్ పార్టీలకు ప్రత్యేకంగా పిలువు

వినోదం మాటున కొన్ని పబ్ల నిర్వాహకులు మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తేలింది. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్లోని పబ్ల నిర్వాహకులు కల్హర్రెడ్డి, అర్జున్, సూర్య వారాంతంలో రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్టు గుర్తించగా.. వీరంతా సినీ ప్రముఖులను పిలిచేవారు. సినీ నిర్మాతలు, మోడల్స్, పబ్ల నిర్వాహకులతో సన్నిహితంగా ఉన్నట్లు ఆధారాలు సేకరించారు.

## ఇప్పుడు బెంగళూరు

తాజాగా బెంగళూరు రేవ్ పార్టీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో 150 మందికి పైగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖులు, కన్నడ, తమిళ సినీ నటులు ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిలో పలువురు నటులు, వ్యాపారవేత్తలు, రాజకీయనేతలు ఉన్నారని టాక్ నడుస్తోంది. వీరంతా రెండు రోజులపాటు ఫామ్ హౌస్ లోనే ఉన్నారని చెబుతున్నారు. ఇప్పటికే తాము ఈ రేవ్ పార్టీలో లేమని ప్రముఖ నటులు శ్రీకాంత్, హేమ, డ్యాన్స్ మాస్టర్ జానీ మాస్టర్ వెల్లడించారు. పోలీసులు మాత్రం హేమ ఉందని అంటున్నారు. బెంగళూరు శివార్లలో హైదరాబాద్ కు చెందిన గోపాల్ రెడ్డికి చెందిన జీఆర్ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ జరిగిందని

పోలీసులు చెబుతున్నారు. ఇందులో పాల్గొన్నవారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టగా సుమారు 15.56 గ్రా. ఎండీఎంఏ, 6.2 గ్రా. హైడ్రో గంజాయి, కొకైన్ లభించాయని పోలీసులు తెలిపారు. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసును కర్ణాటక పోలీసులు లోతుగా విచారిస్తున్నారు.హైదరాబాద్ లో పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండటం, డ్రగ్స్, రేవ్ పార్టీలపై పోలీసులు ఎక్కువ దృష్టి సారించడంతోనే పార్టీకి బెంగళూరును ఎంపిక చేసుకున్నారని.. అది కూడా ఆ నగర శివార్లలో ఉన్న ఫామ్ హౌస్ ను ఎంపిక చేసుకున్నారని చెబుతున్నారు. సన్సెట్ టూ సన్ రైజ్ విక్టరీ పేరుతో ఒక వ్యాపారి తన వుట్టినరోజు సందర్భంగా పార్టీ ఇచ్చినట్టు పోలీసులు ఇప్పటికే నిర్ధారించారు. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు పార్టీ నిర్వహించాలని ప్రణాళిక వేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే బర్త్ డే పార్టీ పేరిట రేవ్ పార్టీ జరిగిందని.. ఇందులో డ్రగ్స్ వినియోగించినట్టు సమాచారం. రేవ్ పార్టీ బాధ్యతలను అరుణ్ అనే వ్యక్తి నిర్వహించినట్టు తెలుస్తోంది. వాసు బర్త్ డే పార్టీకి డ్రగ్ పెడ్లర్లు సిద్ధిఖీ, రణధీర్, రాజ్ కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రేవ్ పార్టీ ఇచ్చిన వాసు గురించి పూర్తి వివరాలను తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. డ్రగ్ పెడ్లర్ లతో అతడికి



సూర్య చిత్ర
శుక్రవారం 24 మే 2024

3వ పేజీ తరువాయి...

ఉన్న సంబంధాలపైనా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే అతడిపై ఉన్న పాత కేసుల వివరాలను కూడా తెలుసుకుంటున్నారు. కాగా రేవ్ పార్టీకి సంబంధించి ఇప్పటికే వాసు, అరుణ్, సిద్ధిఖీ, రణధీర్, రాజ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. రేవ్ పార్టీలో పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకుని.. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## రేవ్ పార్టీ కోసమే సినీ తారలు

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా వినిపిస్తోన్న మాట రేవ్ పార్టీ. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తెలుగు వాళ్లే ఉన్నారని.. అందులోనూ రాజకీయ, సినీ ప్రముఖులు ఉన్నారని అక్కడి పోలీసులు తేల్చారు. ఈ క్రమంలో.. రేవ్ పార్టీ కోసమే చిత్రసీమ నుంచి తారలను తీసుకెళ్లినట్లు తేల్చారు.

బెంగళూరు రేవ్ పార్టీలో వంద మందికి పైగా సెలబ్రెటీలు, రాజకీయ నేతల కుమారులు, బడాబాబుల పిల్లలు పాల్గొన్నారని, అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులే ఎక్కువగా ఉన్నారని టాక్ నడుస్తోంది. తెలుగు ఇండస్ట్రీకి చెందిన వాళ్లలో నటి హేమ పాల్గొన్నారంటూ పోలీసులు చెప్తుంటే... నేను లేను బాబోయ్ అని ఆమె వీడియోలు విడుదల చేస్తోంది. హీరో శ్రీకాంత్, డ్యాన్స్ మాస్టర్ జానీ కూడా ఉన్నారంటూ వార్తలు వైరల్ అవుతుంటే.. అది మేము కాదు అంటూ వాళ్లు కూడా క్లారిటీ ఇచ్చారు. ఇదంతా పక్కన పెడితే.. టాలీవుడ్సినీ ఆర్టిస్టులను కేవలం రేవ్ పార్టీ కోసమే పిలిచారనేది ఇప్పుడు చెప్తున్న అసలు రహస్యం.

నిజానికి, దేశంలో పాశ్చాత్య సంస్కృతి రోజు రోజుకు పెరిగిపోతుంది. ఈ క్రమంలోనే.. పశ్చిమ దేశాల్లో ఉన్న కల్చర్ ఇక్కడికి కూడా పాకుతోంది. సెలెబ్రిటీలు, డబ్బున్న బడాబాబులు.. అక్కడే చదువుకోవటమో, లేదా తీరిక సమయాల్లో అక్కడికి వెళ్లి తనివితీరా ఎంజాయ్ చేసి వస్తుండటమో









జరుగుతోంది. ఇలా అక్కడున్న కొన్ని కల్చర్ల రుచికి అలవాటు పడిన సెలెబ్రిటీలు, ప్రముఖుల పిల్లలు.. అదే ట్రెండ్‌ను ఇక్కడ కూడా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా వచ్చిందే ఈ రేవ్ పార్టీ. రేవ్ పార్టీ కల్చర్ అనేది 1950లో ఇంగ్లండ్లో మొదలై.. మెల్లిగా ప్రపంచమంతా వ్యాపించింది. ఈ కల్చర్ ప్రారంభమైన కొత్తల్లో.. క్లోజ్డ్ ఏరియాలో పెద్దగా మ్యూజిక్ పెట్టుకోనో, లేదా లైవ్ పర్ఫార్మెన్స్ ఇవ్వటమే.. దానికి మైమరిచిపోతూ డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేయటం ఉండేది. ఇక.. పాశ్చత్య దేశాల్లో సాధారణంగానే మద్యం సేవించే అలవాటు ఉండటంతో.. అది కూడా కంటిన్యూ అయ్యేది. కాగా.. రాను రానూ ఈ పార్టీకి అర్థం మారుతూ వస్తోంది. వైల్డ్ బిహేవియర్తో చేసుకునే పార్టీలకు రేవ్ పార్టీలు అని పిలవడం మొదలుపెట్టారు. క్రమక్రమంగా ఈ రేవ్ పార్టీ కల్చర్.. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వేదికవ్వటం ప్రారంభమైంది. రేవ్ పార్టీలు చాలా గోప్యంగా సాగుతున్నాయి. దానికి కారణం ఈ పార్టీల్లో సెలెబ్రిటీలు, ప్రముఖుల



పిల్లలు మాత్రమే పాల్గొనటం ఒక ఎత్తయితే.. ఈ పార్టీల్లో మద్యంతో పాటు డ్రగ్స్, అమ్మాయిలు ఇలా.. చాలానే యవ్వారం జరుగుతుందని టాక్. ముఖ్యంగా యువత ఈ పార్టీల్లో విచ్చలవిడిగా డ్రగ్స్ సేవిస్తూ.. అశ్లీల నృత్యాలు చేయటం.. అదీ హద్దు మీరి శృంగార కార్యకలాపాలు జరుగుతాయని, అన్నింటికీ అన్ని రకాలుగా రెడీ అయిన వాళ్లే ఈ పార్టీల్లో పాల్గొంటారని పోలీసులు తేల్చారు. అయితే, సాధారణంగానే రేవ్ పార్టీలంటే చాలా ఖరీదైన వ్యవహారం. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీకి ఎంట్రీ ఫీజే సుమారు 50 లక్షల వరకు వెచ్చించినట్లు అనుమానిస్తున్నారు. ఎందుకంటే ఈ రేవ్ పార్టీలకు సినీ ఆర్టిస్టులను పిలిచి, వారితో అశ్లీల నృత్యాలు చేయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ రేవ్ పార్టీని బడాబాబుల ఫామ్ హౌసులోనో, గెస్ట్ హౌసుల్లోనో నిర్వహించగా.. 24 గంటల నుంచి 3 రోజుల వరకు నిర్వహించే ప్లాన్ చేశారు. అందుకు తగ్గట్టుగానే ఫుడ్, కూల్డ్రింక్స్, ఆల్కహాల్, సిగరెట్లతో పాటు రకరకాల డ్రగ్స్ కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ శృంగార కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా గదులు కూడా ఏర్పాటు చేశారని వెల్లడైంది.

## మనోళ్లు మారరా



ఇటు గోవా.. అటు బెంగళూరు.. చెన్నై.. స్థానికంగా హైదరాబాద్.. ఇలా రేవ్ పార్టీలకు మాకం మారుస్తున్నారు. డ్రగ్ పెడ్లర్లతో చిత్రసీమకు విడదీయలేని బంధం కొనసాగుతుండటంతో.. ఎక్కడ పార్టీ జరిగినా మన చిత్రసీమే ముందు బయటకు వస్తుంది. ఒక్కరో.. ఇద్దరో కాదు.. పదుల సంఖ్యలో డ్రగ్స్ పార్టీలకు పరుగులు పెడుతున్నారు. కొంతమందిని నిర్వాహకులే పిలుస్తుంటే.. మరికొంతమంది టికెట్లు కొని వెళ్తున్నారు. ప్రత్యేక ఆకర్షణ కోసం కొందరు చిత్ర పరిశ్రమ అమ్మాయిలను పిలిచి, వారితో నృత్యాలు చేయిస్తున్నారు. డ్రగ్స్ ఇచ్చి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వీళ్లకు కూడా పార్టీకి పార్టీ.. డబ్బులకు డబ్బులు.. మత్తుకు మత్తు అన్నట్టుగా సాగుతుండటంతో.. రేవ్ పార్టీ అనగానే పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే 2017 నుంచి డ్రగ్స్ వ్యవహారంలో సినీ ఇండస్ట్రీ బయటకు రావడం లేదు. క్లీన్ చీట్ ఇచ్చినా.. ఎక్కడో ఓచోట పేర్లు బయటకు వస్తూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా.. మన చిత్ర పరిశ్రమ మత్తు నుంచి బయటకు రాకపోవడం విచారకరమే.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 24 మే 2024


# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు

## యక్షిణి అనౌన్స్ చేసిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్



ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ది సూపర్ హిట్ కాంబినేషన్. ఈ సంస్థలు కలిసి చేసిన పరంపర, పరంపర 2 వెబ్ సిరీస్ లు ప్రేక్షకుల్ని ఆకట్టుకుని విజయం సాధించాయి. ఇప్పుడు ఇదే కాంబోలో యక్షిణి అనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. యక్షిణి వెబ్ సిరీస్ ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు.
వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు. కృష్ణ, మాయ పాత్రలతో సోషియో ఫాంటసీ నేపథ్యాన్ని ఈ సిరీస్ కు ఎంచుకున్నారు దర్శకుడు తేజ మార్ని.
ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాలతో రూపొందిన యక్షిణి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. డైరెక్టర్ తేజ మార్ని విజన్ కు తగినట్లు భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఆర్కా మీడియా వర్క్స్ ఈ సిరీస్ ను నిర్మించింది. జూన్ లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

### ఈ వారం కొత్త ఓటీటీ విడుదల





జాబితాతో వాచ్ లిస్ట్ ని అప్డేట్ చేసుకోవడానికిదే సమయం. ఇందులో ప్రసన్న వదనం, రత్నం, క్రూ, ది కర్దాషియన్స్ సీజన్ 5 , అట్లాస్, బైయింగ్ లండన్, జురాసిక్ వరల్డ్: ఖోస్ థియరీ...ఇంకా మరెన్నో వినోదాత్మక టైటిల్స్ స్ట్రీమింగ్ అవుతున్నాయి. టైటిల్స్ లో యాక్షన్, కామెడీ, మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్, డ్రామా మొదలైన వాటిని పుష్కలంగా ఎంజాయ్ చేయవచ్చు. ఇవి గంటల తరబడి ఇంటి తెర ముందు కదలకుండా కూర్చుబెట్టేయడం ఖాయం. దిగువ జాబితాని బ్రౌజ్ చేయడానికి క్రిందికి స్క్రోల్ చేయండి... 1. ప్రసన్నవదనం (మే 24) -ఆహా సుహాస్, రాశీ సింగ్, పాయల్ రాధాకృష్ణ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్. విడుదలైన వారంలోనే ఓటీటీలోకి వచ్చేసింది. 2. రత్నం (మే 24) - అమెజాన్ ప్రైమ్ వీడియో ఏప్రిల్ లో విడుదలైన విశాల్ నటించిన యాక్షన్ థ్రిల్లర్కూడా అప్పుడే ఓటీటీలోకి వచ్చేసింది. 3. క్రూ (మే 24) -నెట్ఫ్లిక్స్ కరీనా కపూర్, టబు, కృతీ సానన్ ముగ్గురూ ఏర్ హోస్టెస్ లు. విమాన ప్రయాణంలో చనిపోయిన ప్రయాణీకుడి బంగారు బిస్కెట్లని ఈ ముగ్గురూ స్మగ్లింగ్ చేస్తున్నప్పుడు వారి జీవితాలు చిత్ర విచిత్ర మలుపులు తిరుగుతాయి.. రాచెల్ ఫెయిన్స్టెయిన్: బిగ్ గై (మే 21)- నెట్ఫ్లిక్స్ అమెరికన్ హాస్య నటి రాచెల్ ఫెయిన్స్టెయిన్ కొత్త స్టాండ్-అప్ కామెడీ ఇది. ఆమె అద్భుతమైన హాస్య నటనతో ప్రేక్షకుల్ని ఆనంద వినోదాల్లో ముంచెత్తుతుంది. 5. ఆక్వామ్యాన్ అండ్ ది లాస్ట్ కింగ్డమ్ (మే 21) జియో సినిమా ఆర్థర్ కర్రీ/ఆక్వామాన్ తన సవతి సోదరుడు, అట్లాంటిస్ మాజీ రాజు ఓర్మ్ మారియస్తో కలిసి తన రాజ్యాన్ని బ్లాక్ మాంటా నుంచి రక్షించుకోవడం కోసం చూడవచ్చు.



**నెట్ ఫ్లిక్స్:**

- ది ఫస్ట్ ఫోర్సెస్ ఆన్ ది ఎర్త్ మే 22
- ఇల్యూజన్స్ ఫర్ సేల్ (డాక్యుమెంటరీ సినిమా)- మే 23
- గారోడెన్స్ ది వే ఆఫ్ ది లోన్ ఉల్ఫ్ (యానిమేషన్)- మే 23
- ఇన్ గుడ్ హ్యాండ్స్ 2 (ఇంగ్లీష్ సినిమా)- మే 23
- ఫ్రాంకో ఎస్కామిల్లా: లేడీస్ మ్యాన్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- మే 23
- అట్లాస్ (సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్)- మే 24
- వ ుల్లిగన్ పార్ట్ 2 (యానిమేషన్ సిట్ కామ్)- మే 24
- క్రూ ( హిందీ సినిమా) మే 24
- మై ఓని గర్ల్ (యానిమేషన్ సినిమా)- మే 26









**అమెజాన్ ప్రైమ్:**

- ది వన్ పర్సెంట్ క్లబ్ సీజన్ 1- (వెబ్ సిరీస్)- మే 23
- ది బ్లూ ఎంజెల్స్ (డాక్యుమెంటరీ మూవీ)- మే 23
- డీఓఎం సీజన్ 2 (వెబ్ సిరీస్)- మే 24
- బాంబ్సెల్- మే 25
- ది టెస్ట్ 3 ( వెబ్ సిరీస్ ) మే 24
- రత్నం మే 24

**డిస్నీ ప్లస్ హాట్స్టార్:**

- షిన్ చాన్ సీజన్ 16 కిడ్స్ (యానిమేషన్ వెబ్ సిరీస్)- మే 20
- డోరామ్యాన్ సీజన్ 19 కిడ్స్ (యానిమేటెడ్ వెబ్ సిరీస్)- మే 20
- మార్వెల్ స్టూడియోస్: అసెంబుల్డ్: ది మేకింగ్ ఆఫ్ ఎక్స్మెన్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ)- మే 22
- పాలైన్ (జర్మన్ మూవీ)- మే 22
- ది కర్దాషియన్స్ 5వ సీజన్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- మే 23
- ది బీచ్ బాయ్స్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ)- మే 24
- ఆడు జీవితం ది గోట్ లైఫ్ (మలయాళ చిత్రం)- మే 26 (ప్రచారంలో ఉన్న తేది)
- రోలాండ్ గారోస్ (ఇంగ్లీష్ స్పోర్ట్స్ మూవీ)- మే 26

ఆహా : ప్రసన్నవదనం మే 24

జియో సినిమా :

- ఆక్వామెన్ -2 ( తెలుగు) మే 21
- డ్యూన్2 ( హాలీవుడ్ ) మే 21

యాపిల్ టీవీ ప్లస్ :

- ట్రయింగ్ 4 ( వెబ్ సిరీస్ ) మే 22

లయన్స్ గేట్ ప్లే : వాంటెడ్ మాన్ ( హాలీవుడ్) మే 24

మరి ఈ వారం ఓటీటీ లోకి రాబోయే ఈ సినిమాలు, సిరీస్ ల అప్ డేట్ పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# శాంతమూర్తి శాంతకుమారి

105 వ జయంతి







తెలుగు చిత్ర రంగంలో తొలి ప్రేమ జంటగా ఆదర్శ దంపతులుగా నటి శాంతకుమారి దర్శక నిర్మాత (పోలుదాసు వుల్లయ్య )పి. వుల్లయ్య పేరు గడించారు. రెండో జంట భానుమతి, రామకృష్ణ. పెరిగిన కుటుంబ వాతావరణం కారణంగా వెల్లాల సుబ్బమ్మ భర్త పట్ల విధేయురాలుగా వుంటూ ఆదర్శ దంపతులుగా కొనసాగడం విశేషం. సహజ నట గాయనిగా గుర్తింపు పొంది, హీరోయిన్ గా రాణించి కేరక్టర్

ఆర్టిస్ట్ అయి నాటి దక్షిణాది ముఖ్య నటీ నటులందరకీ 'మమ్మీ ' అయ్యారు.

శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. కడప జిల్లా ప్రొద్దుటూరులో మే 17,1920న పుట్టారు. సంగీత నృత్యాల్లో శిక్షణ పొంది, 16వ ఏట మద్రాసు చేరి టీచరుగా 2 రూపాయల జీతంకి చేరారు. ఆకాశవాణి కళాకారిణి అయ్యారు.

దర్శక నిర్మాత పి. వి. దాస్ సుబ్బమ్మ సంగీతం విని, అతి బలవంతంతో కుటుంబ సభ్యులను ఒప్పించి శాంత కుమారిగా పేరు మార్చి శశిరేఖగా 1936లో మాయాబజార్ (శశిరేఖ పరిణయం) సినిమాలో నటింప చేశారు. పి. వుల్లయ్య దర్శకత్వం చేసిన తొలి చారిత్రక చిత్రం సారంగధర (1937)లో చిత్రాంగిగా, మళ్ళీ తెలుగు తమిళ భాషల్లో సారంగధర తీస్తే రాణి రత్నాంగిదేవిగా నటించారు. తొలి సారంగధర లో నటిస్తూ వుల్లయ్యను ప్రేమించి పెళ్లికి అందర్నీ తన పట్టుదలతో ఒప్పించారు. పలు హిట్ చిత్రాలు నిర్మించిన రాగిణి పిక్చర్స్, పద్మశ్రీ ఫిలిమ్స్ సంస్థలు ఈ దంపతులవే.



భార్య శాంతకుమారితో వుల్లయ్య

P.Pullayya with wife santhakumari

'బాలాజీ' అనే శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (ఏడాది పాటు అడింది ) సినిమాలో శ్రీనివాసు /వెంకటేశ్వరునిగా నటించిన సి. ఎస్. ఆర్.తో పద్మావతిగా, రెండోసారి ఎన్.టి. ఆర్. వెంకటేశ్వరునిగా నటించ, ఆయన తల్లి వకుళాదేవిగా' వేంకటేశ్వర మహాత్మ్యం ' నటించారు. రెండు చిత్రాలకు దర్శక నిర్మాతగా పి. వుల్లయ్య ఘన విజయం సాధించారు. రెండు సార్లు కూడా సినిమా హాళ్ళలో పెట్టిన హుండీలు అత్యధికంగా నిండి పోవడం విశేషం.

రుక్మిణీ కళ్యాణం, పార్వతీ కళ్యాణం, భక్త జయదేవ, మార్కెండేయ , మాయాలోకం, కృష్ణ ప్రేమ మున్నగు చిత్రాల్లో, కొన్ని తమిళ చిత్రాల్లో కథా నాయికగా చేసి,అర్ధాంగి సినిమా నుంచి కేరెక్టర్ ఆర్టిస్ట్ అయ్యారు. జయభేరి, ప్రేమ్ నగర్, తల్లా పెళ్ళామా, ప్రాణ మిత్రులు, చిన్ననాటి స్నేహితులు, కొడుకు కోడలు ఇలా పలు చిత్రాలు పేరు తెచ్చాయి. 190 తెలుగు,60 తమిళ చిత్రాల్లో, 1 హిందీ డబ్బింగ్ సినిమాలో నటించారు

మంచి గాయని అని తెలిసినా వుల్లయ్య భార్య తో పాడించడం



మరిచేవారు. ఎన్నాళ్ళని నా కన్నులు కాయగ ఎదురు చూతుర గోపాలా, మోహనరంగా రా రా, ఊదుము కృష్ణా, ఎవరోయి ఎవరోయి, కృష్ణయ్యా కృష్ణయ్యా మమత లెరిగిన నా తండ్రి మనసు తెలిసిన ఓ నాన్నా, చిట్టీ పొట్టీ పాపలూ చిరు చిరు నవ్వుల పువ్వులు... ఇలా ఎన్నో హిట్ సాంగ్స్ ఆమె గళం నుంచి. గుక్క తిప్పుకోకుండా ' చల్లని దొరవేరా చందమామా నీ అల్లరి చాలించు చందమామా ' ఈమె పాడిన ఒక అద్భుత గీతం. తప్పుడు ఇంగ్లీష్ మాటలతో 'చిన్ననాటి స్నేహితులు 'లో హాస్యం పండించారు. ' మా బాబే ' అని సినిమాల్లో, బయటా ఎంతో ప్రేమ, అభిమానం చూపేవారు.

1999వ సంవత్సరానికి గాను రఘుపతి వెంకయ్య అవార్డును అందుకున్నారు. ఇంకా నటించాలనే కోరిక తోనే 16-1-2006న స్వర్గస్థులయ్యారు.



సూర్య చిత్ర



ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# చిన్నప్పుడే కేన్స్ వేడుకల్లో కియారా

77 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుకలో కియారా అద్వాణీ మెరిపిస్తోన్న సంగతి తెలిసిందే. డిజైనర్ దుస్తుల్లో కేన్స్ ఉత్సవాల్లో తనదైన మార్క్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే అమ్మడు ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఇదే తొలిసారి. బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలమవుతోన్న పాల్గొనే అవకాశం మాత్రం ఇదే ఏడాది దక్కింది. ఈ నేపథ్యంలో కేన్స్ తో తనకున్న అనుబంధం గురించి గుర్తు చేసుకుంది. 'కేన్స్ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నాకెరీర్ లోనే ఎంతో మధుమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది. దాదాపు 20 ఏళ్ల క్రితం నా కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నాను. అప్పుడు చిన్న పిల్లని. చిన్నప్పుడు ఇలాంటి వాటి గురించి ఇంటర్నెట్ ద్వారా తెలుసుకునే దాన్ని. కానీ నేను ఓ సెలబ్రిటీగా ఇలాంటి వేడుకల్లో పాల్గొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఇది ఎప్పటికీ మర్చిపోలేని ఓ జ్ఞాపకం. సినిమాల్లోకి రావాడం వల్లే ఇది సాధ్యమైంది. లేదంటే? కేన్స్‌లో రెడ్ కార్పెట్ పై నడిచే అవకాశం రాదు. గ్లామర్ డోస్ లో ఎప్పుడూ కొత్తగానే.. సినిమా అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎంత గుర్తింపు తెస్తుందో మరోసారి నాకు అర్దమైంది. ఇలాంటి చిత్రోత్సావాల్లో పాల్గొనే అవకాశం వస్తే ఇకపై మిస్ చేసుకోను' అని అన్నారు. ప్రస్తుతం కియారా కెరీర్ బాలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో వుల్ స్వింగ్ లో ఉంది. అలాగే టాలీవుడ్ లో 'గేమ్ ఛేంజర్' లో నటిస్తోంది. అమ్మడి కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా. ఇవి గాక మరికొన్ని ప్రతిష్టాత్మక చిత్రాల్లోనూ నటిస్తోంది. 'వార్ -2' లో ఎన్టీఆర్ కి జోడీగా నటిస్తోంది. అందులో ఇద్దరి మధ్య రొమాంటిక్ సన్నివేశాలు..యాక్షన్ సన్నివేశాలు హైలైట్ కానున్నాయని సమాచారం. ఈ మధ్యనే రెండు భారీ ప్రాజెక్ట్ లకు సైన్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. కానీ వాటి వివరాలు ఇంకా బయటకు రాలేదు.



### కేన్స్‌లో కియారా

రోమ్ వెళితే రోమన్లా ఉండాలని అంటారు.. కానీ కేన్స్ కి వెళ్లిన కియరాకు ఏమైందో తెలిస్తే షాక్ అవుతారు! వివరాల్లోకి వెళితే.. అందాల కథానాయిక కియారా అద్వానీ 2024 కేన్స్లో అరంగేట్రం చేసింది. ఈవెంట్లో కియరా హంగామా ఆషామాషీగా లేదు. ఈ బ్యూటీ సందడికి సంబంధించిన ఒక స్పెషల్ వీడియో తాజాగా వైరల్గా మారింది. అయితే నెటిజనులు వెంటనే ఒక విషయాన్ని గ్రహించారు. కియరా తన భాష యాసను అనూహ్యంగా మార్చేసిందని కనిపెట్టేయడమే గాక.. తనపై తీవ్రంగా విమర్శలు ఎక్కుపెట్టారు. కియరా ఇప్పుడే ఇలా ఎందుకు చేసింది? అంటూ చాలా మంది ప్రశ్నించారు. కియారా ఫ్రెంచ్ రివేరాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. క్రేప్ ఐవరీ గౌనులో ఈ బ్యూటీ ఫస్ట్ లుక్ .. అందమైన నారింజ రంగు దుస్తులలో రెండవ లుక్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. కియారా అద్వానీ మూడవ ప్రదర్శనగా .. సినీరంగానికి చెందిన మహిళలను గౌరవించ దం కోసం రెడ్ సీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గాలా డిన్నర్కు హాజరయ్యింది. ఈ పార్టీలో కియారా అద్వాణీ లేస్ గ్లోవ్స్తో పింక్ అండ్ బ్లాక్ గౌనులో అద్భుతంగా కనిపించింది. ఈ కార్య క్రమానికి హాజరవడం ఎంత గౌరవంగా భావిస్తోందో తెలిపిన వీడియో వైరల్గా మారింది. అయితే అభిమానులు కియరా భాష యాసను డీప్‌గా పరిశీలించి విమర్శలు ఎక్కుపెట్టారు. కియరా మారిన యాసపై అభి మానులు చాలా ఆశ్చర్య పోయారు. చాలామంది దీనిని 'ఫేక్' అని అభివర్ణిస్తున్నారు. కియరా ఏంటి ఇలా మాట్లాడు తోంది.. కేన్స్ కి వెళ్లాకే ఇలా అయిందేమిటీ? అన్న కామెంట్లు వినిపించాయి. మొత్తానికి కియరా క్లిప్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది కియారా అద్వాణీ తదుపరి వరుస చిత్రాలతో అభిమానులను అలరించనుంది.



# థియేటర్ల ప్రధాన ఆదాయం ఇదే...?

ఆన్ లైన్ లో సినిమా టికెట్ బుక్ చేయడం మ్యాటర్ కాదు. థియేటర్ కి వెళ్లిన తర్వాత అక్కడ పాప్ కార్న్ కోక్ కొన్నామా? అన్నది మ్యాటర్. ఎందుంకటే టికెట్ ధరకంటే స్నాక్స్ ధర చూస్తేనే దిమ్మతిరిగిపోతుంది. ఫ్యామిలీతో సినిమా కెళ్లాలంటే మిడిల్ క్లాస్ మ్యానే కాదు..అప్పర్ క్లాస్ మ్యాన్ కూడా అక్కడ షాక్ అవ్వాల్సిన పరిస్థితే. కొంతకాలంగా యధేశ్చగా మల్టీప్లెక్స్ లో స్నాక్స్ రూపంలో ఈ రకమైన దోపిడి జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక కొన్ని చోట్ల పెడుతున్నారు? మరికొన్ని చోట్ల ఎలాంటి డిస్ ప్లేలు లేకుండానే అడిగినంత చెల్లించుకోవాల్సిందే. తాజాగా కొన్ని గణాంకాల ప్రకారం థియేటర్ల లాభాలు చూస్తే ఆశ్చర్యపోవడం ఖాయం. టిక్కెట్ల విక్రయాల కంటే చిరుతిళ్లు ఎక్కువ డబ్బును తెచ్చిపెడుతున్నాయని మరోసారి తేలింది. సాధారణంగా థియేటర్లో అందుబాటులో ఉండే చిరుతిళ్లు అదే బయట విక్రయిస్తే సగం ధరకే వస్తాయి. ఇవే స్నాక్స్ థియేటర్లో రెట్టింపు చేసి అమ్ముతున్నారు. టికెట్లు తెగకపోయినా... థియేటర్ కి వెళ్లిన ప్రతీ ఒక్కరూ స్నాక్స్ తీసుకుంటే చాలు ఖాళీగా ఉన్న సీటు ధరలు ఫిల్ అయినట్లే. భారతదేశంలో అగ్రశ్రేణి మల్టీప్లెక్స్ చైన్ అయిన పీవీర్ ఐనాక్స్ నుండి వచ్చిన నివేదికల ప్రకారం జనవరి నుండి మార్చి 2024 వరకు




టిక్కెట్ విక్రయాల కంటే చిరుతిళ్ల అమ్మకాల ద్వారా ఎక్కువ ఆదాయం కనిపిస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చిరుతిళ్ల అమ్మకాలు 21% పెరిగి రూ. 1,958.4 కోట్లకు చేరుకోగా, టిక్కెట్ల విక్రయాలు 19% వృాఎద్ధి చెంది రూ. 3,279.9 కోట్లకు చేరుకున్నాయి. ఈ ఏడాది మాత్రం అన్ని రకాల థియేటర్లకు పంచ్ పడింది. దేశ వ్యాప్తంగా జరుగుతోన్న ఎన్నికలు...ఐపీఎల్ సీజన్ కారణంగా చాలా సినిమాలు రిలీజ్ కాలేదు. దీంతో ఈ ఏడాది ఫుండ్ అండ్ బేవరేజెస్ ఆదాయ వృాఎద్ధి బాక్సాఫీస్ ఆదాయ వృాఎద్ధి రేటును అధిగమించింది. టికెట్ ఆదాయం కంటే శీతలపానీయాలు..స్నాక్స్ పై వచ్చిన ఆదాయం మెరుగ్గా ఉంది. ఒక టిక్కెట్ ధర దాదాపు 300 రూపాయలు అయితే ఒక పాప్కార్న్ బకెట్తో పాటు పానీయం ధర రూ. 1000 ఖర్చు అవుతుంది. టికెట్ ..పాప్ కార్న్ మధ్య ఇంతటి వ్యత్యాసం ఉంది. అదే 1000 ల పాప్ కార్న్ బకెట్ బయట 500-600 రూపాయల మధ్యలో ఉంటుంది.

# ఈ సీక్వెల్ అటకెక్కేనా?




బడ్జెట్ ఎక్కువైన ప్రతి సినిమా ఇప్పుడు రెండు భాగాలుగా తెరకెక్కించడం ట్రెండ్ గా మారింది. కథను ఒక సినిమాగా చెప్పలేం అనుకున్నప్పుడు రెండు భాగాలుగా చెప్పొచ్చు.. ఆడియన్స్ లో ఆ ఎగ్జైట్ మెంట్ కొనసాగించ వచ్చు అని ప్రూవ్ చేసిన సినిమా బాహుబలి. రాజమౌళి కూడా ఆ ప్రాజెక్ట్ ని ఒక సినిమాగానే చేయాలని అనుకున్నాడు. కానీ పాత్రలు బాగా వస్తుండటంతో ఆ కాన్ఫిడెన్స్ తో ఎవరు చేయలేని సాహసం చేశాడు. రాజమౌళి వేసిన ఆ ఒక్క అడుగు ఎన్నో సినిమాలకు స్ఫూర్తిగా నిలిచింది. ఎంతోమంది దర్శకులకు ధైర్యం ఇచ్చింది. ఐతే అన్ని సినిమాలు ఇలా రెండు భాగాలుగా చెప్పాలనుకుంటే పొరపాటు చేసినట్టే. బాహుబలి సినిమాకు అలా కుదిరింది. ఆ



తర్వాత వచ్చిన కె.జి.ఎఫ్ కూడా రెండు భాగాలు అలా వర్క్ అవుట్ అయ్యింది. మరోపక్క పుష్పని కూడా అలా రెండు భాగాలుగా తెస్తున్నారు. అయితే ఈ మధ్యలో కొన్ని సినిమాలు అలాంటి ప్రయత్నమే చేసినా అంతగా వర్క్ అవుట్ కాలేదు. మాస్ మహరాజ్ రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో వచ్చిన సినిమా ఈగల్. ఈ సినిమా రిలీజ్ ముందు ఒక భాగంగానే అనుకోగా సినిమా చివర్లో ట్విస్ట్ ఇచ్చి సెకండ్ పార్ట్ కూడా అనౌన్స్ చేశారు. అసలు కథ సెకండ్ పార్ట్ లోనే అనిపించేలా చేశారు. అయితే ఈగల్ సినిమా సక్సెస్ అయితే ఈగల్ 2 చేసే అవకాశం ఉండేది. కానీ ఈగల్ సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. ఇప్పుడు ఈగల్ 2 చేసే ఛాన్స్ ఉందా అంటే కష్టమే అని అంటున్నారు. ఈగల్ 1 నే ఎవరు చూడలేదు. ఈగల్ 2 చేస్తే మాత్రం ఉపయోగం ఉంటుందా అని దర్శక నిర్మాతల్లో డౌట్ మొదలైంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈగల్ సినిమాకు భారీ బడ్జెట్ పెట్టేశారు. ఈగల్ 2 కి సంబంధించిన కొంత రష్ ఉన్నా సీక్వెల్ చేయాలంటే మళ్లీ ఎంతోకొంత సెటప్ చేయాల్సి ఉంటుంది. అందుకే రవితేజతో ఈగల్ 2 చేయడం కన్నా దానికి బదులు మరో సినిమా చేయడం బెటర్ అనే ఆలోచన కూడా మంచిదని చెప్పొచ్చు. డైరెక్టర్ కార్తీక్ మాత్రం ఈగల్ ని వదిలి పెట్టి తేజా సజ్జాతో మిరాయ్ అంటూ వస్తున్నాడు. లేటెస్ట్ గా ఆ సినిమా నుంచి మంచు విష్ణు టీజర్ రిలీజ్ చేశారు. మిరాయ్ లో విలన్ గా మంచు విష్ణు అదరగొట్టనున్నాడని చెప్పొచ్చు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 24 మే 2024

# అంతపెద్ద స్టార్స్ రాకపోతే ఎలా?




సుకుమార్ అల్లు అర్జున్ కలిసి చేస్తున్న పుష్ప 2 అంచనాలను ఏమాత్రం తగ్గకూడదనేలా తెరకెక్కిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ కూడా సినిమా మీద ఉన్న అంచనాలకు తగినట్టుగానే బడ్జెట్ విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. పుష్ప 2 తో సుకుమార్ అల్లు అర్జున్ చాలా పెద్ద ప్లానే వేసినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కొన్ని సర్ ప్రైజ్ లు ఆడియన్స్ ని ఫుల్ ఖుషి చేస్తాయని అంటున్నారు. ఆగష్టు 15న థియేటర్లు దద్దరిల్లిపోవడం పక్కా అని అంటున్నారు. పుష్ప 2 లో ఒక సర్ ప్రైజింగ్ ఎలిమెంట్ గా దేవి శ్రీ ప్రసాద్ తెరంగేట్రం ఉంటుందని టాక్. సినిమాలో కొద్ది నిమిషాల పాటు ఉండే ఒక కీలక పాత్రలో దేవి శ్రీ ప్రసాద్ ని ఫిక్స్ చేశాడట సుకుమార్. దేవికి కూడా నటన మీద ఎప్పటి నుంచో ఆసక్తి ఉంది. పుష్ప 2 లో నటిస్తే చేసిన చిన్న పాత్రకైనా మంచి మైలేజ్ వస్తుందని భావిస్తున్నాడట దేవి శ్రీ ప్రసాద్. అందుకే సుకుమార్ ఇచ్చిన ఆఫర్ ని కాదనకుండా ఓకే చెప్పేశాడట. అల్లు అర్జున్ ఆల్రెడీ పుష్ప రాజ్ గా మరోసారి పూనకాలు తెప్పించడానికి రెడీ అవుతుంటే సరైన టైం లో దేవి శ్రీ ప్రసాద్ కూడా ఒక చిన్న క్యామియోతో అదరగొట్టేస్తాడని అంటున్నారు. ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉంది అన్నది తెలియదు కానీ. సుకుమార్ ఇలా ప్లాన్ చేస్తే మాత్రం పుష్ప 2 కి అడ్వాంటేజ్ అవుతుందని చెప్పొచ్చు. పుష్ప 2 సినిమా విషయంలో సుకుమార్ ఒకదాన్ని మించి మరొకటి అనేలా స్కెచ్ లు వేస్తున్నాడు. టికెట్ కొనుక్కుని థియేటర్ కు వచ్చిన ఆడియన్స్ ను లెక్క సరిపోయేలా సాటిస్ఫై చేసేందుకు సుకుమార్ నెక్స్ట లెవెల్ లో ప్లానింగ్ చేస్తున్నాడట. ఎలాగు తన మ్యూజిక్ తో సినిమాకు కావాల్సినంత హై ఇచ్చే దేవి శ్రీ ప్రసాద్ పుష్ప 2 లో చిన్న పాత్రతో మరో సర్ ప్రైజ్ ఇస్తాడని అంటున్నారు. పుష్ప 2 కోసం పాన్ ఇండియా లెవెల్ లో ఆడియన్స్ అంతా ఒక రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుంది అన్నది చూడాలి. రీసెంట్ గా పుష్ప 2 నుంచి వచ్చిన పుష్ప పుష్ప సాంగ్ ట్రెండింగ్ లో ఉంది. త్వరలోనే సినిమా లోని సెకండ్ సాంగ్ రిలీజ్ చేస్తారని తెలుస్తుంది.

# ప్రశాంత్‌నీల్ శంకర్‌లాగా ట్విస్ట్‌గా

హీరో-దర్శకుల కాంబినేషన్ అనేది ప్రస్తుతం ఇండస్ట్రీలో ఎంత హాట్ టాపిక్గా మారిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సరైన కాంబినేషన్ సెట్ అయితే, సినిమా మొదలవకముందే మార్కెట్లో మంచి డిమాండ్ ఏర్పడుతూ ఉంటుంది. రాబోయే రోజుల్లో పాన్ ఇండియా మార్కెట్లో మరింత ఎక్కువ కాంబినేషన్లు తెరపైకి రాబోతున్నాయి. ఇందులో ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ ఇద్దరు కూడా ఎప్పటినుంచో సినిమా చేయాలని చర్చలు జరుపుతున్నారు. అయితే, సరైన డేట్స్ కుదరకపోవడం వల్ల మరియు ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండడం వల్ల ఇప్పటివరకు సినిమా స్టార్ట్ కాలేదు. ఇక మొత్తానికి, రీసెంట్గా ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్ట్ పై క్లారిటీ ఇచ్చారు. ఆగస్టులో ఈ సినిమా షూటింగ్ మొదలవబోతోంది అని అధికారికంగా పోస్టర్ కూడా విడుదల చేశారు. అంతా బాగానే ఉంది కానీ, సలార్ సెకండ్ పార్ట్ కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అసలు, ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్లోనే మొదలవుతుందని చాలామంది నటీనటులు కూడా చెప్పారు. మొదటి పార్ట్ బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకున్న నేపథ్యంలో సెకండ్ పార్ట్ శౌర్యంగపర్వం పై ప్రేక్షకులు అధిక స్థాయిలో ఆసక్తి చూపిస్తున్నారు. కాబట్టి, వీలైనంత తొందరగా ఈ పాజిటివ్ హైప్ ఉన్నప్పుడే సినిమాను విడుదల చేస్తే బాగుంటుందని అభిప్రాయాలు వస్తున్నాయి. అయితే, దర్శకుడు ప్రశాంత్ ఇప్పుడు హఠాత్తుగా ఎన్టీఆర్ సినిమాను లైన్లోకి తీసుకువచ్చారు. దీంతో, ప్రభాస్ సినిమా 'సలార్'పై అనుమానాలు కలుగుతున్నాయి. ఒకవేళ 'సలార్ 2' సెట్స్ పైకి తీసుకురావస్తే, మరోవైపు ఎన్టీఆర్ సినిమాను కూడా ఒకేసారి కొనసాగిస్తారా అనే ప్రశ్నలు కూడా ఉన్నాయి. 'సలార్ 2'పై మేకర్స్ ఇప్పట్లో క్లారిటీ ఇవ్వరని తెలుస్తోంది. ప్రభాస్ కూడా మరోవైపు 'రాజాసాబ్' సినిమాలో ఫినిష్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పుడు 'కల్కి' ప్రమోషన్స్లో మరింత బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో 'సలార్' డేట్స్ అడ్జెస్ట్ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. ఒకవేళ ప్రభాస్ గ్యాప్ ఉన్నప్పుడు 'సలార్ 2' షూటింగ్ కొనసాగిస్తారు అనే విధంగా కూడా మరికొన్ని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా, ఇద్దరు పెద్ద హీరోలతో ఇంతటి భారీ బడ్జెట్ సినిమాలను ఒకేసారి సెట్స్ పైకి తీసుకురావడం చాలా రిస్కుతో కూడుకున్న పని. ఇప్పటికే దర్శకుడు శంకర్ ఆ బాధను అనుభవిస్తున్నారు. కొన్ని పొరపాట్లతో 'భారతీయుడు 2' గేమ్ ఛేంజర్ సినిమాల షూటింగ్స్ను ఒకేసారి పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఏ సినిమాపై సరైన క్లారిటీ కూడా రాకపోవడం తో, ఆయన ఒత్తిడికి గురి అవుతున్నారు. మరి అదే తరహాలో ఎన్టీఆర్, సలార్ ప్రాజెక్టులను సెట్స్ పైకి తీసుకువచ్చి ప్రశాంత్ నీల్ కూడా రిస్కు తీసుకుంటాడా లేదా అనేది డౌట్స్ వస్తున్నాయి. లేదంటే సైలెంట్ గా ప్రభాస్ ప్రాజెక్టును పక్కనపెడతారేమో చూడాలి.



## ప్రశాంత్‌వర్మ..రణవీర్

యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ హనుమాన్ సినిమాతో ఎలాంటి క్రేజ్ సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా లెవెల్ లో అందరి చూపు తనవైపు తిప్పుకున్నారు. తన యూనివర్స్ లో భాగంగా వచ్చిన తొలి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. ఆ మూవీ సీక్వెల్ వర్క్ కూడా స్టార్ చేశారు. అందుకు సంబంధించిన అప్డేట్స్ ఇటీవల ఇచ్చారు. దాంతోపాటు ఆక్టోపస్ ను కూడా ప్రశాంత్ వర్మ పూర్తి చేస్తున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ప్రశాంత్ వర్మ.. బాలీవుడ్ స్టార్ హీరో రణ్ వీర్ సింగ్ తో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఆ మూవీకి రాక్షస్ అనే టైటిల్ కూడా కన్ఫర్మ్ చేసినట్లు టాక్ వినిపించింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమా నిర్మిస్తోందని.. మరో మైథలాజికల్ బ్యాక్ గ్రౌండ్ లో స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కథగా ఈ మూవీ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ వార్త వైరల్ అయింది. ప్రశాంత్ వర్మ, రణ్ వీర్ సింగ్ మూవీ ముందడుగు వేయడం లేదని, వీళ్లిద్దరి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ తో సినిమా ఆగిపోయిందని రీసెంట్ గా వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో ఏమాత్రం కూడా నిజం లేదని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పలు మీడియా వర్గాలతో చెప్పారు. ప్రస్తుతం తమ సినిమా ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్నట్లు చెప్పారు. ఈ సినిమా గురించి త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానున్నట్లు తెలుస్తోంది. రాక్షస్ టైటిల్ కన్ఫర్మ్ అని కూడా సమాచారం.

# మోహన్‌లాల్‌తో సితార వంశీ

టాలీవుడ్లో ప్రస్తుతం సితార ఎంటర్టైన్మెంట్స్ అత్యధిక సంఖ్యలో సినిమాలను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంస్థకు అధిపతిగా ఉన్న సితార నాగవంశీ తన వ్యూహాత్మ కమైన ప్రాజెక్టులతో వరుస విజయాలను అందుకుంటున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నాయి. ఇటీవల విడుదలైన సార్ మరియు మ్యాడ్ సినిమాలు మంచి విజయాలను సాధించాయి. టిల్లు స్క్వేర్ వంటి సినిమాతో భారీ వసూళ్లు రాబట్టి సితార ఎంటర్టైన్మెంట్స్ పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 125 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇప్పుడు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే చిత్రం మే 17న విడుదల కానుంది. కృాఎష్ణ చైతన్య దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో విశ్వక్ సేన్, నేహా శెట్టి, అంజలి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఎంత బిజీగా ఉన్నా కూడా నిర్మాత నాగ వంశీ సోషల్ మీడియాలో ఎప్పుడు చురుగ్గా కనిపిస్తూ ఉంటారు. రీసెంట్ గా మలయాళం స్టార్ మోహన్ లాల్ ను కలిసి నాగ వంశీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు దర్శకుడు వెంకీ అట్లూరి కూడా వెళ్లారు. లెజెండరీ యాక్టర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ సినిమా ఇండస్ట్రీలో మీరు చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటారని అన్నారు. అలాగే మోహల్ లాల్ దర్శకత్వంలో రాబోతున్న బెరోజ్ సినిమాను కూడా ప్రస్తావిస్తూ ఆ సినిమాతో మంచి విజయం అందుకోవాలి అని కోరుకున్నారు. మరి రాబోయే రోజుల్లో మోహల్ లాల్ తో కూడా సినిమా చేస్తారేమో చూడాలి. మరోవైపు మోహన్ లాల్ తెలుగులో కన్నప్ప సినిమాలో కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక సితార వారి విషయానికి వస్తే మరికొన్ని క్రేజీ సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి. నందమూరి బాలకృా ఎష్ణ, డైరెక్టర్ బాబీ కాంబోలో రూపొందుతున్న 109 మూవీ కూడా సితార బ్యానర్ పైనే వస్తోంది. ఈ సినిమా దసరాకు విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్, విజయ్ దేవరకొండ్యా 12, కళ్యాణ్ శంకర్ మ్యాడ్ స్క్వేర్, గౌతమ్ తిన్ననూరి మ్యాజిక్, భాను-రవితేజ చిత్రం, సిద్ధు జొన్నలగడ్డ టిల్లు క్యూబ్ వంటి పలు ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి.





## లూసీఫర్ 2 ఎక్కడి నుంచి మొదలయింది

మలయాళం సూపర్ స్టార్ మోహన్ లాల్ హీరోగా హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన లూసిఫర్ మూవీ 2019లో కేరళలో బిగ్గెస్టు బ్లాక్ బస్టర్గా నిలిచిన విషయం తెలిసిందే.
పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో టోవినో థామస్, వివేక్ ఒబెరాయ్, మంజు వారియర్, కీలక పాత్రల్లో నటించగా.. పృాఎథ్వీరాజ్ సుకుమారన్ స్పెషల్ క్యామియోలో కనిపించాడు. సినిమా బిగ్గెస్ట్ హిట్ తో లూసిఫర్ కు సీక్వెల్ ప్రకటించాడు పృాఎథ్వీరాజ్ సుకుమారన్.
ఎప్పటినుంచో సీక్వెల్ వస్తున్నట్లు వార్తలు వచ్చినా తాజాగా మేకర్స్ అధికారికంగా లూసిఫర్ 2 ను ప్రకటించారు. నేడు మోహన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా లూసిఫెర్ టీం నుంచి ఒక పోస్టర్ రిలీజ్ చేసారు.
లూసిఫర్ సినిమా క్లైమాక్స్ లో మోహన్ లాల్ విదేశాల్లో ఒక మాఫియా డాన్ గా చూపించారు. తన తమ్ముడైన టోవినో థామస్ ను ముఖ్యమంత్రిని చేసి విదేశాలకు వెళ్లిన లూసిఫర్ ఎవరు ? తండ్రి లాంటి వ్యక్తి నుంచి దూరమైన వ్యక్తి లూసిఫర్ గా ఎలా ఎదిగాడు ? అనేది ఈ సీక్వెల్ లో చూయిస్తారని చెబుతున్నారు. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో మోహన్ లాల్ చుట్టు బాడీ గార్డ్స్ ఉండగా అతను నడుచుకుంటూ వస్తున్నాడు. అయితే లూసిఫర్ 2 ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం ఇంక వెల్లడించలేదు.
లూసిఫర్ మళయాళంలో భారీ హిట్ అయిన తర్వాత తెలుగులో అదే పేరుతో డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు. ఇక్కడా భారీ హిట్ కొట్టింది. ఆ తర్వాత మెగా స్టార్ చిరంజీవి ఇదే సినిమాను గాడ్ ఫాదర్ పేరుతో రీమేక్ చేసి విడుదల చేయగా 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం.

# ఎన్టీఆర్ సినిమాల్లో ఆ కథను రీమేక్

టాలీవుడ్లో తక్కువ సమయంలోనే విశేషమైన గుర్తింపు పొందిన యంగ్ హీరో విశ్వక్ సేన్, తన కొత్త చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఛల్ మోహన్ రంగ ఫేమ్ కృాఎష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మే 31న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది, ముఖ్యంగా సినిమా పోస్టర్లు ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించాయి. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ లంకల రత్న అనే పవర్ ఫుల్ రోల్ లో నటించనున్నారు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్లో విశ్వక్ రాజకీయ నాయకుడిగా కనిపించడం, నుదిటిన పెద్ద బొట్టు, చేతులెత్తి దండం పెట్టడం వంటి దృాఎశ్యాలు ప్రేక్షకులలో ఆకాంక్షను పెంచాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో రాజకీయ అంశం ప్రాముఖ్యంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదల చేసిన లిప్ లాక్ సీన్ పోస్టర్ కూడా మంచి స్పందనను రాబట్టింది. సినిమా విడుదలకు ముందు ఈ విధమైన ప్రమోషన్లతో, మేకర్స్ సినిమా మీద మంచి హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇక రీసెంట్ గా యాంకర్ సుమతో కూడా చిత్ర యూనిట్ ఒక ఇంటర్వ్యూలో పాల్గొంది. హీరో విశ్వక్ సేన్, దర్శకుడు కృాఎష్ణ చైతన్య, హీరోయిన్స్ నేహా శెట్టి, అంజలి ఆ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇక అందుకు సంబంధించిన ప్రోమో ఇటీవల విడుదల చేయగా సోషల్ మీడియాలో అది వైరల్ గా మారింది. ముందుగా అటెండెన్స్ తీసుకుంటున్నట్లు యాంకర్ సుమ ఒక టీచర్ తరహాలో వ్యవహరించుగా విశ్వక్సేన్ రాలేదు అని అతనే చెప్పాడు. మరి ఇక్కడ వచ్చి కూర్చున్నది ఆత్మనా అని సుమ అడగడంతో కాదు రత్న అని సినిమాలోని అతని క్యారెక్టర్ గురించి విశ్వక్ సమాధానం చెప్పేశాడు. గ్లామర్ డోస్ లో ఎప్పుడూ కొత్తగానే.. ఇంటర్వ్యూలో ఈ తరహా పంచులు చాలా గట్టిగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. అసలు కట్టప్ప నేను అంటూ విశ్వక్ మాట్లాడగా అతను పైకి కోపంగా ఉన్నా లోపల మాత్రం ఒక టెడ్డీబేర్ లాంటి సున్నితమైన మనసు కలిగిన వాడు అని నేహా తనదైన శైలిలో పొగడ్తలతో ముంచేసింది. దర్శకుడు కృాఎష్ణ చైతన్య కూడా పాపం చాలా మంచోడు అన్నట్లుగా డైలాగ్ చెప్పడంతో విశ్వక్ అప్పుడే తనలోనే మాస్ క్యారెక్టర్ ను బయటకు తీయడం కూడా హైలెట్ గా నిలిచింది. ఒకవేళ మీరు ఎన్టీఆర్ సినిమాలలో ఏదైనా రీమేక్ చేయాలని అనుకుంటే దేన్ని సెలెక్ట్ చేసుకుంటారు అని మరో ప్రశ్న అడగడంతో విశ్వక్ ఊహించిన విధంగా నా అల్లుడు రీమేక్ చేస్తానని అని చెప్పేసాడు. ఇక షూటింగ్లోని అనేక విషయాల గురించి హీరోయిన్ అంజలి కూడా మాట్లాడ సాగింది. మొత్తంగా ఈ ఇంటర్వ్యూ చాలా ఫన్నీగా ఉండబోతున్నట్లుగా అనిపిస్తుంది. రేపు ఫుల్ ఇంటర్వ్యూ ని యూట్యూబ్ లో విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యంగ్ హీరోయిన్ నేహా శెట్టి ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా, అంజలి కీలక పాత్రలో నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.



ఈ వారం సూర్యచిత్ర కథానాయకుడు


# నాగచైతన్య కొత్త కారు దిమ్మతిరిగే ధర




అక్కినేని యువ హీరో నాగ చైతన్యకి కార్లు, బైక్స్ అంటే బాగా ఇష్టం అనే సంగతి అందరికి తెలిసిందే. ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఖార్లుగా చెప్పబడే లంబోర్గని చైతూ దగ్గర ఉంది. తెలుగు రాష్ట్రాలలో అతి కొద్ది మంది దగ్గర మాత్రమే లంబోర్గని కార్లు ఉన్నాయి. ఈ కారు ధర 4 కోట్ల పైనే ఉంటుంది. అలాగే చాలా కంపెనీలకి చెందిన బ్రాండెడ్ కార్లు నాగ చైతన్య కలెక్షన్స్ లో ఉన్నాయి. ఇప్పుడు మరో ఖరీదైన కారుని చైతూ కొనుగోలు చేశాడు. ప్రపంచంలో అత్యంత ఖరీదైన లగ్జరీ కార్స్ బ్రాండ్ గా గుర్తింపు ఉన్న పోర్స్చ్ కారుని కొనుగోలు చేసి ఆ క్లబ్ లో చేరాడు. 911 3 కారుని నాగ చైతన్య ఏకంగా 3.5 కోట్లకి పైగా ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కారుకి సంబందించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫొటో చూసిన ఫ్యాన్స్ దాన్ని చూస్తేనే దిమ్మతిరిగిపోతోందని, ఇక నడిపోతే ఎలా ఉంటుందో అని అంటున్నారు. సమయం దొరికినప్పుడల్లా నాగ చైతన్య బైక్ లు, కార్లపై టూర్స్ వెళ్తూ ఉంటాడు. అందుకే అన్ని రకాల బ్రాండెడ్ కార్లు, బైక్స్ ని ఎప్పటికప్పుడు కొనేసి తన గ్యారేజ్ లో పెట్టుకుంటాడు. ఇప్పుడు పోర్స్చ్ కారు కూడా అతని గ్యారేజ్ లోకి వచ్చి చేరింది. ఇప్పటికే అతని వద్ద ఫెరారీ, ల్యాండ్ రోవర్ మరియు మెర్సిడెస్ బెంజ్ లాంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం చైతన్య చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ మూవీ చేస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బేనర్ లో ఏకంగా 60 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని బాన్నివాసు నిర్మిస్తున్నారు. ఉత్తరాంధ్ర బ్యాక్ డ్రాప్ లో మత్స్యకార జీవితాలలో జరిగిన నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఈ కథని తెరకెక్కిస్తున్నారు. సాయి పల్లవి ఈ సినిమాలో నాగ చైతన్యకి జోడీగా నటిస్తోంది. ఈ ఏడాది ఆఖరిలో తండేల్ మూవీ ప్రేక్షకుల ముందుకి రానుంది. ఈ సినిమా తర్వాత కార్తిక్ దండు దర్శకత్వంలో చైతన్య ఒక సినిమా చేయబోతున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఈ ఏడాదిలోనే స్టార్ట్ కానుందంట. విరూపాక్ష మూవీతో సక్సెస్ కొట్టిన కార్తీక్ దండు నాగ చైతన్య కోసం ఎలాంటి కథని సిద్ధం చేసాడనేది తెలియాల్సి ఉంది. అలాగే మరో రెండు ప్రాజెక్టులు కూడా చర్చలో దశలో ఉన్నట్లు తెలుస్తోంది.

## తండేల్ అసలు కథ

అక్కినేని హీరో నాగ చైతన్య ప్రస్తుతం చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ మూవీ చేస్తున్నాడు. సాయి పల్లవి ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో గీతా ఆర్ట్స్ ఈ మూవీని నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. శ్రీకాకుళం నేపథ్యంలో ఈ మూవీ కథాంశం ఉండబోతోందని ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ స్టోరీపై నాగ చైతన్య క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా రియల్ లైఫ్ స్టోరీ అని చెప్పాడు. రాజు అనే ఫిషర్ మెన్ లైఫ్ లో జరిగిన సంఘటనలతో ఈ మూవీ తెరకెక్కుతోందని అన్నారు. సముద్రంపై చేపల వేటకి వెళ్లిన అతను పాకిస్థాన్ జలాల్లోకి ప్రవేశించడంతో అక్కడ ఆర్మీ అతన్ని జైల్లో పెట్టింది. అతను రెండేళ్లు పాకిస్థాన్ జైల్లో బందీగా ఉన్నాడు. తరువాత బయటకొచ్చాడు. రాజు పాత్రని అర్ధం చేసుకొని పూర్తి స్థాయిలో అడాప్ట్ చేసుకోవడానికి నేను తొమ్మిది నెలలు సమయం తీసుకున్న అని నాగ చైతన్య ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. నేను చేసే పాత్రల విషయంలో అన్ని పెర్ఫెక్ట్ గా ఉండేలా చూసుకుంటా. అందుకే శ్రీకాకుళం స్లాంగ్ నేర్చుకోవడంతో పాటు రాజు ఇంటికి కూడా వెళ్లి అతనితో చాలా విషయాలు మాట్లాడి తెలుసుకున్నాను. అతని ధైర్యం, దేశభక్తి చూసిన తర్వాత ఆశ్చర్యం కలిగింది. మత్స్యకారుల జీవితాల గురించి తెలుసుకోవడానికి వారితో చర్చించడం జరిగింది. నా కెరియర్ లో చేస్తోన్న బిగ్గెస్ట్ మూవీ తండేల్. కచ్చితంగా ఈ సినిమాలో నేను చేసిన రాజు పాత్ర అందరికి కనెక్ట్ అవుతుందని అనుకుంటున్న అని నాగ చైతన్య చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే ఈ సినిమాని బన్నీ వాసు నిర్మిస్తూ ఉండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగ చైతన్య ఈ సినిమాతో కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొడతానని నమ్మకంతో ఉన్నాడు. మూవీలో సాయి పల్లవి కూడా ఉత్తరాంధ్ర స్లాంగ్ లోనే మాట్లాడుతుందని తెలుస్తోంది. ఆమె కూడా ప్రత్యేకంగా ఈ స్లాంగ్ నేర్చుకుందట. లవ్ స్టోరీ లాంటి హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న మూవీ కావడంతో తండేల్ పై ఎక్స్ పెక్టేషన్స్ హై ఎండ్ లోనే ఉన్నాయి. ఇక సినిమా కోసం ముందే మేకర్స్ చాలాసార్లు వర్క్ షాప్ లో కూడా పాల్గొన్నారు. ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా రియాలిటీ కి తగ్గట్లే సినిమాను నిర్మిస్తున్నారు. ముఖ్యంగా సినిమాలో సెట్ విజువల్స్ బిగ్ స్క్రీన్ పై నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటాయని తెలుస్తోంది.









# సూసైడ్ సీరియల్



పవిత్ర మరణంతో చంద్రకాంత్ ఆత్మహత్య వారంలోనే త్రినయని సీరియల్ ఇద్దరు నటులు మృతి

పవిత్ర మృతిని తట్టుకోలేకపోయిన చంద్రకాంత్ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడైంది. త్వరలోనే ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనుకున్నారు. కానీ, రోడ్డు ప్రమాద రూపంలో పవిత్ర చనిపోవడంతో.. చంద్రకాంత్ తట్టుకోలేకపోయాడు. అయితే చంద్ర కాంత్ గతంలో శిల్ప అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. కొంతకాలంగా చంద్రకాంత్ పవిత్ర జయరామ్ తో రిలేషన్ లో ఉన్నాడు. ఇప్పుడు ఈ ఇద్దరి మరణంతో సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది.

సీరియల్ నటుడు చందు ఆత్మహత్య సంచలనంగా మారింది. సీరియల్ నటి పవిత్ర జయరామ్ గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఇదే ప్రమాదంలో ఆమె ప్రియుడు, సీరియల్ నటుడు చంద్రకాంత్ గాయపడ్డాడు. పవిత్ర మృాతిని తట్టుకోలేకపోయిన చంద్రకాంత్ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా చందు ఆత్మహత్య పై అతని భార్య శిల్ప స్పందించారు. అయిదేళ్లుగా సీరియల్ నటి పవిత్ర తో చందు సహజీవనం చేస్తున్నాడని ఆమె అన్నారు. చందు తన వెంటపడి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వివరించారు. త్రినయని సీరియల్ ప్రాజెక్ట్ వచ్చిన దగ్గర నుంచి చందుకు పవిత్రతో సంబంధం మొదలైందని, పవిత్రతో రిలేషన్ లో ఉంటూ తనను పిల్లల్ని వదిలేసాడని, చందు తనతో ఐదేళ్ల నుండి మాట్లాడట్లేదంటూ ఎమోషనల్ అయ్యారు. పవిత్ర మీద విపరీతమైన ప్రేమ పెంచుకున్నాడపి. కానీ పవిత్ర కు చందు కాకుండ ముందు చాల రిలేషన్స్ ఉన్నాయి అని శిల్ప అన్నారు. పవిత్ర మాయ లో పడి చందు ఈ విధంగా అయ్యాడని, పవిత్ర సడెన్‌గా చనిపోవడంతో.. డిప్రెషన్ లో ఉన్నాడని, మూడు రోజుల క్రితం చేయి కోసుకున్నాడని, పవిత్ర నీ దగ్గరికి వస్తున్నా అంటూ ఇన్స్టాగ్రామ్ లో పోస్టులు పెట్టాడని, శుక్రవారం నుంచి ఇంట్లో వాళ్ల ఫోన్లు కూడా లిఫ్ట్ చేయకపోవడంతో తన ఫ్లాట్ కి మాకు తెలిసిన వాళ్ళని పంపించామని, అక్కడ డోర్ పగలగొట్టి చూస్తే.. సూసైడ్ చేసుకొని ఉన్నాడని శిల్ప కన్నీళ్లు పెట్టుకున్నారు.



చందు తండ్రి వెంకటేష్ మాట్లాడుతూ, పవిత్ర తో రిలేషన్ ఉన్నప్పటి నుంచి తల్లిదండ్రులు, పిల్లల్ని వదిలేశాడని, గత ఐదేళ్లుగా చందు ఇంటికి రాలేదని, పవిత్ర చనిపోయిన తర్వాత డిప్రెషన్ లోకి వెళ్ళాడన్నారు. మూడు రోజుల క్రితం తమ ఇంటికి వచ్చాడని, పవిత్ర దగ్గరికి వెళ్లిపోతున్నా అని చెప్పాడని, అలా చేసుకోవద్దని చెప్పా మని, శుక్రవారం పొద్దున లకడికపూల్ వెళ్లి వస్తా అని చెప్పి వెళ్ళిపోయాడని తెలిపారు.









# సల్మాన్ కూడా బాలయ్య టైపేనా?



హీరోలంతా కెమెరా ముందు ఎలా ఉంటారో తెలిసిందే. ఎంతో సౌమ్యంగా..హ్యాపెందాగా ఉంటారు. మరి ఆన్ సెట్స్ లో ఎలా ఉంటారు? ఆఫ్ ది కెమెరా ఎలా నడుచుకుంటారు? అంటే ఎవరికి నచ్చినట్లు వారుంటారు. మరి బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఎలా ఉంటాడు? అంటే ఆయన కూడా ఆన్ ది కెమెరా అయినా..ఆఫ్ ది కెమెరా అయిన ఒకేలా ఉంటారుట. సల్మాన్ ఖాన్‌కి కోపం ఎక్కువట. షూటింగ్ సెట్స్ లో ఎక్కువగా అరుస్తాడుట. రిలాక్స్ మోడ్‌లో ఉంటే పర్వాలేదుట. కానీ షూటింగ్ సమయంలో ఎవరైనా డిస్టబెన్స్ చేసినా.. అసౌకర్యానికి గురి చేసినా శివ తాండవం ఆడేస్తాడుట. కోపం తన్నుకుని టన్నుల కొద్ది వచ్చేస్తుందిట. వెనుకా.. ముందు ఆలోచించకుడా మాటలతో దాడి చేస్తాడుట. కానీ అటుపై కూల్ అయిన తర్వాత కూడా అంతే వాళ్లను బుజ్జగిస్తాడుట. అనవసరంగా కోపగించుకున్నానని సారీ కూడా చెప్పేస్తారుట. సల్మాన్‌కి తనమన అనే బేధం ఉండదట. సెట్స్‌లో అందర్నీ ఒకేలా ట్రీట్ చేస్తారుట. స్టార్ హీరో అనే భావాన్ని ఎక్కడా చూపించరుట. లంచ్ సమయంలో చిన్న చిన్న ఆర్టిస్టులతోనూ కలిసి భోజనం చేస్తారుట. వాళ్లతో సరదాగా జోకులు వేస్తారుట. స్పాట్‌లో కూర్చోవడానికి కుర్చీలు అందుబాటులో లేకపోయినా అందరితో కలిసి కిందనే కూర్చుని సమభావం చూపిస్తారుట. ఈ విషయంలో సల్మాన్ ఖాన్ చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందని ఓ సీనియర్ నటుడు తెలిపారు. కాకపోతే కాస్త కోపం ఎక్కు..అదీ ఎక్కువ సేపు కాదు అనేసారు. ఇక టాలీవుడ్ లో హీరోల్లో కోపగించుకునేది? ఎవరు అంటే అంతా బాలయ్య పేరు చెబుతారు. కానీ ఆయన మనసు కూడా వెన్నే. అదీ కోపం కాదు..తనలో ప్రేమని కోపం రూపంలో చూపిస్తారని అంటారు. ఇటీవలే ఓ బాలుడితో బాలయ్య సీరియస్‌గా ఉన్న ఓ వీడియో రిలీజ్ అయింది. అందులో ఆ బాలుడిపై బాలయ్య సీరియస్ అయినట్లు కనిపిస్తుంది. కానీ అదంతా బాలయ్య చూపించే ప్రేమ మాత్రమే అన్నది అందరికీ తెలిసిందే.

# మహాభారతం తీస్తే తారక్ ఓ భాగమే?

మహాభరతాన్ని తెరకెక్కించడం అన్నది రాజమౌళి ఓ డ్రీమ్ గా పెట్టుకున్నారు. అది ఎప్పుడు సాధ్యమవుతుంది? అన్నది అతడికి కూడా తెలియదు. ఇప్పట్లో ఆ కథని తాను తెరకెక్కించలేని...అంతటి అనుభవం తనకు లేదని ఓపెన్ గా నే చెప్పేసారు. మహాభారతాన్ని ఓ యజ్ఞంలా భావించి చేయాల్సిన కథ అని మనసులో మాట చెప్పారు. 10 భాగాలుగా దాన్ని తీయాల్సి ఉంటుందన్నారు. అటు బాలీవుడ్ దర్శకులు కూడా ఈ కథని తెరకెక్కించాలని



ఆలోచన చేసేవాళ్లు లేకపోలేదు. సంజయ్ లీలా భన్సాలీ..నితీష్ తివారీ..అషుతోష్ గోవారికర్ లాంటి వారు చేసే అవకాశం ఉంది. కానీ తలపెట్టిన తర్వాత అనుకున్నంత ఈజీ కాదన్నది అందరికీ తెలిసిన వాస్తవం. అందుకే మహాభారతాన్ని టచ్ చేయాలంటే అంతా వెనకడుగు వేస్తున్నారు. వీళ్లందరిలో పాన్ ఇండియాలో..పాన్ వరల్డ్ లో ఫేమస్ అయిన రాజమౌళి చేస్తేనే బాగుంటుందని మెజార్టీ వర్గం ఎన్నోసార్లు సోషల్ మీడియాలో అభిప్రాయపడింది. ఒకవేళ రాజమౌళినే టేకప్ చేస్తే గనుక అందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కి మాత్రం ఓ రోల్ పక్కా అనొచ్చు. ఎందుకంటే యంగ్ టైగర్ అందులో నటించాలని అన్న ఆసక్తిని గతంలో ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసారు. మహాభారతంలో పాత్రల ఎంపికపై ఫిల్మ్మేకర్ మీ సలహా కోరితే ఏమంటారన్న ప్రశ్నకు తారక్ స్పందిస్తూ..' చెప్తే రాజమౌళి చంపేస్తాడు కాబట్టి చెప్పకూడదని అనుకుంటున్నా. అయినప్పటికీ వదలని ఇంటర్వ్యూయర్ కృష్ణుడు, అర్జునుడు, కర్ణుడు, భీముడి పాత్రలకు ఎవరిని ఎంచుకుంటారన్న ప్రశ్నకు.. 'జూనియర్ తెలివిగా తన పేరు చెప్పి తప్పించుకున్నాడు. మరి ద్రౌపదిగా ఎవరిని ఎంచుకుంటారంటే ? మాత్రం కొంచెం తబడుతూనే అలియాభట్ పేరు చెప్పాడు. ఆ రకంగా మహాభారతం తీస్తే రాజమౌళి చేయాలని తారక్ మనసులో అభిప్రాయాన్ని చాలా కాలం క్రితమే చెప్పారు. అప్పటికి ఆయనతో 'ఆర్ ఆర్ ఆర్' లాంటి పాన్ వరల్డ్ సినిమా చేయలేదు. చేస్తే గనుక జక్కన్న మాత్రమే చేయాలని ఇంకా బలంగా చెప్పేవారేమో!

# సన్నీని బికినీలో మానుషి...

మానుషి చిల్లర్.. మోడలింగ్ ప్రపంచంలో మిస్ వరల్డ్ కిరీటం దక్కించుకుని బాలీవుడ్ లో అడుగుపెట్టిన ఈ హరియాణా బ్యూటీ, సినీ ప్రస్థానం మొదలుకొని ఇప్పటి వరకు మంచి సక్సెస్ ను అందుకోలేదు. గ్లామర్ ఫీల్డ్ లో అయితే అట్రాక్షన్ గా నిలుస్తూనే ఉంది. మానుషి చిల్లర్, మిస్ వరల్డ్ కిరీటంతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. 17 సంవత్సరాల తర్వాత భారత్ నుంచి ఈ కిరీటం గెలుచుకున్న ఆమె, చరిత్రలోకి ఎక్కింది. 2022లో అక్షయ్ కుమార్ సరసన సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన మానుషి, ఆ సినిమాలో భారీ ఫ్లాప్ ను ఎదుర్కొన్నారు. ఆ తరువాత ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. తెలుగు ప్రేక్షకులకు ఆపరేషన్ వాలెంటైన్ సినిమాతో పరిచయం అయినా, ఈ సినిమా కూడా మంచి ఫలితాలను తీసుకురాలేకపోయింది. వరుణ్ తేజ్ తో కలిసి చేసిన ఈ చిత్రం, ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఈ విధంగా, మానుషి తన నటనా ప్రస్థానంలో ఎక్కడా సరైన విజయం పొందలేకపోయింది. అయితే, సోషల్ మీడియాలో మాత్రం మానుషి చిల్లర్ ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. స్టైలిష్ ఫోటోలతో, గ్లామర్ డోస్ తో తన అభిమానులను ఆకట్టుకుంటోంది. రీసెంట్ గా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటోలలో అమ్మడు బికినీతో బ్యూటీ ఫుల్‌గా దర్శనమిచ్చింది. మొన్నటివరకు ట్రెడిషనల్ మరియు మోడ్రన్ లుక్స్‌లో సూపర్బ్‌గా కనిపించిన ఈ బ్యూటీ మళ్ళీ చాలా గ్యాప్ తరువాత బికినీలో స్టన్ అయ్యేలా చేసింది. అలాగే చేతిలో కెమెరా పట్టుకొని ఉంది. త్వరలోనే ఒక ఎగ్జైటింగ్ న్యూస్ షేర్ చేయనున్నట్లు క్యాప్షన్ ఇచ్చింది. మరి అమ్మడు ఎలాంటి సర్ ప్రైజ్ ఇస్తుందో చూడాలి. కెరీర్ పరంగా చూస్తే, మానుషి బిగ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. బడే మియాన్ చోటే మియాన్ సినిమాలో అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ లతో కలిసి నటించినప్పటికీ, ఈ చిత్రంలో కూడా మానుషి తన నటనతో ప్రేక్షకులను ప్రభావితం చేయలేకపో యింది. కెప్టెన్ మిషా పాత్రలో స్టైలిష్‌గా కనిపించినా, ప్రేక్షకుల హృదయాలను దోచలేకపోయింది. ఇప్పటి వరకు ఆమె చేసిన నాలుగు చిత్రాలు పెద్దగా విజయం సాధించకపోవడంతో, మానుషి కెరీర్ పై ప్రశ్నార్థకంగా మారింది. ఇక సోషల్ మీడియాలో ఈ విధంగా వైరల్ అవుతున్న, మానుషి తన తొలి హిట్ ఎప్పుడు అందుకుంటుందో చూడాలి.



# క్లీంకార జన్మ రహస్యం

**ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన రాంచరణ్, ఉపాసన క్రమంగా స్నేహితులై, ప్రేమికులై తర్వాత 2012 జూన్ 14న దంపతులయ్యారు. ఈ శుభకార్యం జరిగి ఇప్పటికి 12 సంవత్సరాలైంది. గత సంవత్సరం జూన్ 20న వీరు తల్లిదండ్రులు కూడా అయ్యారు. ఒక ఆడపిల్లకు జన్మనిచ్చిన ఉపాసన, తమ కూతురికి క్లీంకార అని పేరుపెట్టారు.**

పెళ్లయిన 11ఏళ్లకు ఉపాసన తల్లయింది. అప్పటివరకు తనను దాదావు అందరూ ఏదో సందర్భంలో పిల్లలెప్పుడూ? అని అడుగుతూనే ఉన్నారు. అత్తగారయితే(చిరంజీవి భార్య సురేఖ) మరీనూ. ఈ విషయం ఉపాసన తనే స్వయంగా చెప్పింది. సద్గురు జగ్గీవాసుదేవ్తో ఇష్టాగోష్ఠిలో కూడా తను ఈ ప్రస్తావన తెచ్చింది. ఉపాసన వెలిబుచ్చిన అభిప్రాయం ఏంటంటే, తమ దంపతులిరువురం జీవితంలో స్థిరపడ్డాక, పిల్లలను కందామని అనుకున్నామని, ఆర్థికంగా, సామాజికంగా సౌకర్యంగా ఉన్నామనిపించినవుడే పిల్లలకు జన్మ నిద్దామని తమ ఉద్దేశ్యమని చాలాసార్లు తెలిపింది. తను సామాజిక మాధ్యమాలలో చాలా చురుకుగా ఉంటుందని అందరికి తెలుసు.

ఆర్ఆర్ఆర్ జపాన్లో విడుదలైన సందర్భంగా టోక్యో వెళ్లిన ఈ జంట, తాము ఇప్పుడు తల్లిదండ్రులు కావడానికి రెడీగా ఉన్నామని చెప్పింది. పర్టిక్యులర్గా ఉపాసన చెప్పింది. ఇది జరిగింది అక్టోబర్ 2022లో. సడెన్గా డిసెంబర్



2022లో ఉపాసన గర్భందాల్చిందని కొణిదెల కుటుంబం ప్రకటించింది. తన ఫ్యామిలీలోకి బుల్లి సభ్యుడు/సభ్యురాలు రాబోతోందని మెగాస్టార్ ఆనందంతో తబ్బిబ్బవుతూ పోస్ట్ పెట్టాడు. తర్వాత జరిగింది అందరికీ తెలుసు.

ఇక్కడే ఉపాసనను క్లోజ్గా అనుసరించే కొంతమందిలో అనుమానం మొలకెత్తింది. తను గొప్ప వైద్య విజ్ఞాన సంస్థకు అధిపతి. ఆరోగ్యానికి చాలా ప్రాముఖ్యతనిచ్చే అమ్మాయి. ఎన్నో దేశవిదేశాల్లోని ఆసుపత్రులు, ఆరోగ్యపరిశోధనా సంస్థలు బాగా పరిచయం. స్టెమ్సెల్ బ్యాంక్ గురించి, దాని విశిష్టత గురించి ఉపాసన చాలాసార్లు వివిధ సందర్భాల్లో వివరించారు. ఉపాసన గర్భం సహజమైంది కాదని వారి అనుమానం. ఆ అనుమానమే నేడు నిజమైంది. ఈ మధ్య కొంతమంది మహిళలతో ఇష్టాగోష్టిగా సమావేశమైన ఉపాసన, మహిళలు తమన అండాలను భద్రపరచడం, ఆ తరువాత ఎప్పుడు(కొన్ని సంవత్సరాల తర్వాత) కావాలనుకుంటే అప్పుడు, తమ భర్తల శుక్రకణాలతో ఫలదీకరణం చేయించి, తమ గర్భాల్లో ప్రవేశపెట్టుకోవడం ద్వారా గర్భం దాల్చవచ్చని, తానూ అలాగే చేసానని స్పష్టం చేసింది. అంటే ఒకరకంగా సరోగసీ అన్నట్టే కానీ, అద్దె గర్భం మాత్రం కాదు. అంటే ఎప్పుడో పదేళ్ల క్రితం భద్రపరిచిన తన అండాలతో ఇప్పుడు తాను క్లీంకారకు జన్మనిచ్చానన్న విషయాన్ని బయటపెట్టింది.

అయితే, నిజానికి ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదు. అది పూర్తిగా వారి వారి వ్యక్తిగత ఇష్టానుసారం అనుసరించిన విధానం. ఈ పద్ధతికి తన భర్త రామ్చరణ్ మద్దతు తెలిపిఉంటాడు కాబట్టి, ఏ సమస్యా లేదు. మిగిలిన కుటుంబసభ్యులకు కూడా అభ్యంతరం ఉన్నట్లుగా మనకు తెలిసే అవకాశమూ లేదు. స్వతహాగానే ఉపాసన డైనమిక్ లేడీ. రామ్చరణ్ వ్యక్తిగతంగా అంత దూకుడుగా ఉండడని చెబుతారు. కాబట్టి ఈ పద్ధతి వారికి వర్కవుట్ అయింది. ఇది పూర్తిగా వారి కుటుంబ వ్యవహారం. కానీ, నైతికంగా, వైవాహిక జీవన సంప్రదాయానికి వ్యతిరేకంగా అసహజంగా జరిగిన సృ్ాఎష్టి ప్రక్రియ ఇది.



భార్యాభర్తల మధ్య శారీరక సంబంధం లేకుండా, కేవలం భౌతిక అవసరాలపై(?) మాత్రమే దృష్టిపెట్టి చేసిన ఈ పని చట్టవిరుద్ధం కాకపోవచ్చు కానీ, వివాహం అనే పద్ధతిని అగౌరవపరిచినట్టేనని కొందరి అభిప్రాయం. వాస్తవానికి ఉపాసన చెప్పిన కారణం(జీవితంలో స్థిరపడ్డాక) వారికి అసలే వర్తించదు. వేలాది కోటీశ్వరులు వారు. సరేపేదవారు, ఇంట్లో ఇంకో జీవిని భరించే శక్తిలేని వారైతే ఈ పద్ధతిని అనుసరిస్తే తప్పేమీకాకపోవచ్చు. కానీ, వారు ఈ పద్ధతిన గర్భం ధరించడానికి చాలా ఖర్చవుతుంది. అది వాళ్లవల్లకాదు. అంటే, మళ్లీ ఇది అమలు చేయాలంటే ధనవంతులే అయ్యుండాలి.


ఈ పద్ధతి వల్ల, పెళ్లి వద్దు, పిల్లలు మాత్రం కావాలనుకునే యువతీయువకులకు కూడా తల్లీ, తండ్రీ అయ్యే అవకాశం లభిస్తుంది. (ఈమధ్య వచ్చిన తెలుగు సినిమా మిస్ శెట్టి-మిస్టర్ పొలిశెట్టి ఈ కాన్సెప్ట్తో వచ్చిందే). అంటే సింగిల్ పేరెంట్స్ అన్నమాట. ఆ పిల్లలకు తల్లి ఉంటే తండ్రి ఉండడు. తండ్రి ఉంటే తల్లి ఉండదు. ఎలాంటి పరిస్థితుల్లో వారు పెరుగుతారు? భార్యాభర్తల మధ్య శారీరక సంబంధం వల్ల కేవలం పిల్లలు పుట్టడమే కాదు, వారిద్దరి మధ్య ఒక నమ్మకం, భావోద్వేగ బంధం, తమ మధ్య రహస్యాలేవీ లేవనే భరోసా ఏర్పడతాయి. ఆ పిల్లలు తల్లిదండ్రుల ప్రేమను పంచుకుని పెరుగుతారు. అది ఒక మంచి కుటుంబ నిర్మాణానికి దారితీస్తుంది.

సరోగసీ అనే పద్ధతిపై చట్టప్రకారం కొన్ని నిబంధనలున్నాయి. భార్యాభర్తల్లో ఎవరైనా పిల్లలు కనడానికి శారీరకంగా సమర్థులు కాకపోతేనే ఈ పద్ధతిని అవలంబించాలి. దానికి తగిన పత్రాలు సమర్పించి ప్రభుత్వం నుంచి అనుమతి కూడా పొందాల్సిఉంటుంది. ఇటువంటి వివాదాస్పదమైన సంఘటన తమిళ నటి నయనతార, విఘ్నేశ్శివన్ దంపతుల విషయంలో కూడా జరిగింది. ఇక్కడ నయనతార పూర్తి శారీరక సామర్థ్యం ఉండి కూడా ఫేక్ సర్టిఫికెట్లతో సరోగసీని ఎంపిక చేసుకుంది. కేవలం ఈ గర్భం మోయడాలు, లేబర్ పెయిన్స్ ఎవడు పడతాడులే అనే భయం వల్ల. కానీ, సృ్ాఎష్టిలో అపురూపమైన వరం, అదీ కేవలం స్త్రీకి మాత్రమే సొంతమైన అనుభూతి మాతృాఎత్వం. దీన్నే వద్దనుకునే వారున్నారంటే అది వారి దురదృ్ాష్టం.



















మల్లెమొగ్గ

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

సాక్షి మాలిక్

